


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 16 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 203 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఏపీకి వెళ్లాల్సిందే.. ఐఏఎస్‌లకు క్యాట్ ఆదేశం



# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

**రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు**
**దేశ భద్రత విషయంలో వీఎల్‌ఎఫ్ పాత్ర కీలకం**
**రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్**
**రోణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం**
**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**





**హైదరాబాద్,అక్టోబర్15(అక్షరం న్యూస్):** పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్‌ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్‌ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్‌ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు.

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు

# లైన్ క్లియర్

**పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు**



**హైదరాబాద్,అక్టోబర్15(అక్షరం న్యూస్):** గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని

# ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

**దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది**
**టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ**




న్యూఢిల్లీ,అక్టోబర్15: నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది ఢిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా

# అబ్జర్వేషన్ హోమ్‌ను తీర్చిదిద్దుతాం

**పిల్లలకు శిక్షణ ఇప్పిస్తాం: సీతక్క**



**హైదరాబాద్,అక్టోబర్15(అక్షరం న్యూస్):** సైదాబాద్ లోని స్పెషల్ అబ్జర్వేషన్ హోమ్‌ను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇక్కడ 72 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ బాల నేరస్తులుగా వచ్చినవారిలో పరివర్తన తీసుకొస్తున్నామన్నారు. ఇది శిక్ష కాలం కాదు శిక్షణ కాలమని ఆమె వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వ అబ్జర్వేషన్ ఉన్నంతవరకు వాళ్ళలో మంచి పరివర్తన రావాలని, వాళ్లకి కావాల్సిన ఎడ్యుకేషన్, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నారని, ఇంకా అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతామన్నారు.
ఓజీరఃబర ఐబీపజీస ఉనీబీట: కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వార్నింగ్..

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన

# ఎన్నికల నగారా

**మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్**
**జార్ఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు**
**రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు**
**ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక**
**కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి**




# రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**



**హైదరాబాద్,అక్టోబర్15(అక్షరం న్యూస్):** రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రైవేటు భవనాలకు అద్దె బకాయిలు

# విడుదల చేయాలి

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ

రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ' ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతు న్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

### మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన

# ఎన్నికల నగారా

న్యూఢిల్లీ,అక్టోబర్15: మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

# ఏపీకి వెళ్లాల్సిందే.. ఐఏఎస్‌లకు క్యాట్ ఆదేశం

దిల్లీ: ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలకు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)లో ఊరట లభించలేదు.

పిటిషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది.

ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా?" అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరఫు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు.

ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. వాదనల అనంతరం .. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. ప్రతివాదులైన కేంద్రం, డీవోపీటీలకు నోటీసులు ఇచ్చింది. నవంబరు 5లోపు కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ఐసీఐసీఐ బ్యాంక్‌లో మోసంపై సీఐడీ విచారణ

ఖాతాదారులకు నగదు ఇచ్చివేస్తున్న బ్యాంక్

విజయవాడ,అక్టోబర్15(ఆర్ఎన్ఎ): బెజవాడ ఐసీఐసీఐ బ్యాంక్‌లో సీఐడీ విచారణ ముగిసింది. బ్యాంక్ మేనేజర్ నుంచి సీఐడీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. బ్యాంక్ మాజీ ఉద్యోగులు నరేష్, గోల్డ్ కౌన్సిలర్ మహేష్, నరసరావు పేట బ్రాంచ్ మాజీ ఉద్యోగి కరుణాకర్‌పై సీఐడీ కేసు నమోదు చేసింది. ఖాతాదారుల దగ్గర నుంచి వసూలు చేసిన కోట్ల రూపాయలతో ఫైనాన్స్ సంస్థ, ట్రేడింగ్ సంస్థలను ఏర్పాటు చేసి పెట్టుబడి పెట్టినట్టు సీఐడీ గుర్తించింది. గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరేశ్ ఖాతాదారులను మోసం చేశాడని బ్యాంక్ ఉన్నతాధికారులు నిర్ధారించారు. అతను పనిచేసిన కాలంలో వివిధ శాఖల్లో కలిపి మొత్తం 72 మంది ఖాతాదారుల నుంచి రూ.28 కోట్లు కాజేసినట్లు గుర్తించారు.స్కాంలో పాత్రధారులుగా ఉన్న ప్రభు శేఖర్, అజిత్ సింగ్ సహా మరికొందరి పాత్రపై సీఐడీ ఆధారాలు సేకరిస్తోంది. చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంక్ స్కాంకి బెజవాడలో లింకులపై సీఐడీ ఫోకస్ పెట్టగా.. స్కాంలో బ్యాంక్ మాజీ ఉద్యోగి నరేష్‌కు ప్రభుశేఖర్ సహకరించినట్టు గుర్తించారు. నరేష్ ఆర్థిక సాయంతో ప్రభుశేఖర్ నరజ్గ ÷నాన్స్ కంపెనీ ఏర్పాటు చేసినట్టు గుర్తించారు. ఈ సంస్థ ద్వారా ఆర్థిక లావాదేవీలు భారీగా చేసినట్టు సీఐడీ అధికారులు తెలుసుకున్నారు. దీంతో పాటు అక్లాస్ అనే సంస్థకు కూడా పెట్టుబడి పెట్టినట్టు ఆధారాలు సేకరిస్తున్నారు. స్కాంలో కీలక పాత్ర పోషించిన నరసరావు పేట బ్రాంచ్ మాజీ ఉద్యోగి కరుణాకర్, స్టానికుడైన రాజేష్ వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుశేఖర్‌ను వారం క్రితం ఒక కేసులో హైద్రాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్టు సీఐడీ గుర్తించింది. బెజవాడలో పలువురు కస్టమర్ల నుంచి ఇదే విధంగా చేసినట్టు గుర్తించింది. ఖాతాదారుల నుంచి సీఐడీ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు ఏపీలోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ భారతీనగర్ ఐసీఐసీఐ బ్రాంచ్‌లలో మోసపోయిన ఖాతాదారులకు ఊరట లభించింది. బాధిత ఖాతాదారులకు అధికారులు నగదును వెనక్కి ఇచ్చే ప్రక్రియను ప్రారంభించారు.





# జూలురుపాడు మండల పరిధిలో చిరుత సంచారం

## ఆందోళనలో సూరారం గ్రామ శివారు జనం

**భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్15 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ చిరుతపులి కలకలం సృష్టిస్తోంది. జూలురుపాడు మండల పరిధిలోని సూరారం గ్రామ శివారులో చిరుత సంచారం చేస్తోందని రైతులు తెలిపారు. ఓ రైతు మిర్చి పంట వద్ద కుక్కను కాపలా ఉంచాడు. ఆ కుక్కపై చిరుత దాడి చేసి చంపింది. అనంతరం కుక్కను సమీప అడవుల్లోకి లాక్కెల్లింది చిరుత. చిరుత సంచారాన్ని రైతులు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్ఆర్‌వో ప్రసాద రావు తన సిబ్బందితో చిరుత సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చిరుత పాదముద్రలను గుర్తించారు. చిరుత సంచారం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జూలురుపాడు మండలంతో పాటు ఏన్కూర్, తల్లాడ మండల ప్రాంత ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. చిరుత జాడ కనిపిస్తే తక్షణమే సమాచారం అందించాని అధికారులు చెప్పారు. రాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లే రైతులు కర్రలు తప్పనిసరిగా తీసుకెళ్లాలని, గుంపులు గుంపులుగా ఉండాలని అధికారులు సూచించారు.



### గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు

# లైన్ క్లియర్

ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

# అబ్జర్వేషన్ హోమ్‌ను తీర్చిదిద్దుతాం

తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి ఉంటారని, వాళ్లు పరివర్తన తెచ్చేందుకు మహిళ సంక్షేమ శాఖ నుంచి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇక్కడ అవసరాలను సమీక్షించుకొని విద్యార్థుల కోరిన అన్ని వసతులను కల్పిస్తామని, తొందరలో వారిని సత్ప్రవర్తన తీసుకొచ్చి ఇంటికి పంపిస్తామన్నారు. తల్లిదండ్రులు లేని

పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రి అనే భరోసా ఇస్తామని, వారి టాలెంట్ను బయటికి తీసుకొచ్చి ట్రైనింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దామన్నారు మంత్రి సీతక్క.

# ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజ్గ ÷ర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ÷ఉ÷ూఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.

### ప్రైవేటు భవనాలకు అద్దె బకాయిలు

# విడుదల చేయాలి

**హైదరాబాద్,అక్టోబర్15(అక్షరం న్యూస్):**

గురుకుల పాఠశాలలు కొనసాగుతున్న ప్రైవేటు భవనాలకు వెంటనే అద్దె బకాయిలు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. అద్దె భవనాల యజమానులతో మాట్లాడి అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ మేరకు గురుకుల సొసైటీల కార్యదర్శులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

గురుకులాల కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి రోజూ ఒక పాఠశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గురుకుల విద్యార్థులకు మెస్ ఛార్జీలను ఎప్పటికప్పుడు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినందున.. సంబంధిత అధికారులు సమావేశమై మెస్, కాస్మొటిక్స్, ట్యూటర్ల ఛార్జీల పెంపునకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణరావు, విద్య, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు బుర్రా వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, గురుకుల సొసైటీల కార్యదర్శులు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాలకు పరిశీలకులుగా భట్టి, ఉత్తమ్, సీతక్క

న్యూఢిల్లీ,అక్టోబర్15 :

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేసింది. జార్ఖండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. ఇక మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు బాధ్యతలు అప్పగించారు.

# టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభ పోస్ట్ ఆవిష్కరణ..

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రతం అవుతుంది ఆయా దేశాల ఆర్థిక సంక్షోభాల పార్యవసానాలో శ్రమ శక్తులపైనే తమ ప్రతాపని చూపిస్తున్నాయని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం తల్లాడ పట్టణంలో టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభ అక్టోబర్ 20న జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూపోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందిందన్న దేశాల సైతం పాలకవర్గాలు ప్రజలపై కార్మికులపై దోపిడిని అణచివేత ను పెంచుతున్నాయని గ్లోబలికరణ ప్రపంచీకరణను ప్రైవేటీకణాల తర్వాత యాజమానులు కంపెనీ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నాయి కార్మికులు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటున్నారు అభివృద్ధి అని ఎంత గొంతు చించుకుంటున్న పెట్టుబడిదారులు పెట్టుబడి కేంద్రీకరణ తప్ప మరొకటి లేదు కార్మిక అభద్రత భావంతో కూటికోసం కోటి తిప్పలుగా మారిపోయింది ఇలాంటి పరిస్థితి ఉన్నది ఈ స్థితిలో కార్మికులు ఐక్య ఆందోళన నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఈ దృష్ట్యా గత 40 సంవత్సరాల్లో ఐఎఫ్టియు కింద అనేక కార్మిక పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకున్నటువంటి స్థితి ఉన్నది దేశవ్యాప్తంగా కార్మికుల్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం పోరాడవలసిన బాధ్యత ఉన్నది కాబట్టి 14 రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న టియుసిలో ఐఎఫ్టియు విలీనం జరుగుతుంది అక్టోబర్ 20న సుందరయ్య విజ్ఞాన్ కేంద్ర హైదరాబాద్ లో జరుగు ఈ వీలిన సభలో కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు .

దేశంలో కార్మికవర్గంపై ప్రభుత్వాల యాజమాన్యం
దోపిడీ జరుగుతున్నది కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి ఆర్థిక దోపిడీ కాకుండా మతం ఉన్మాదం దృక్పథం తో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది



కార్మికుల ఐక్యతను ఇచ్చిన చేస్తుంది కార్మిక ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి ఈ విలీన సభ ఎంతో ఉపయోగా పడుతుందని వారు అన్నారు. ఈ పోస్ట్ ర్ ఆవిష్కరణ కార్యక్రమంలో
ఐఎఫ్టియు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్. లాల్మియా. తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు రాఘవ, రామకృష్ణ, కృష్ణ, నరసరావు, పుల్లారావు, సైదా, వెంకటేశ్వర్లు, బాలాజీ, జగన్ రెడ్డి, పిచ్చయ్య, యాకూబ్,నాగులు, శ్రీను, అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే చదువులు కొనసాగేదెలా...

### ఫీజులపై సర్కారు నిర్లక్ష్యం కళాశాలల కఠినత్వం..
### అయోమయంలో విద్యార్థిలోకం...
### గత మూడేళ్లుగా మంజూరు కానీ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు...

**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు్ల తక్షణమే విడుదల చేయాలని,విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ పేజీ కళాశాలలు ఈ నెల 14 నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వదిక బందును నిర్వహిస్తుందని, దీనివల్ల విద్యార్థుల తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని లిఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో ఇటికాల రామకృష్ణ. మాట్లాడుతూనాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30% 2022 -23 గాను 20%, 2023 -24 గాను జీరో పర్సెంట్ బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వాదిక బంద్ నిర్వహిస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వి విడుదల చేయకపోవడంతో ఈ నిర్వాదిక బంధు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయని, ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని ఆయన విమర్శించారు.ఇప్పటికే గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని,ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్లతోనే ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.2024, 2025 విద్యా సంవత్సరం గాను ఇప్పటివరకు స్కాలర్షిప్ ఈపాస్ ఆన్లైన్ డేట్ ప్రభుత్వం ఇవ్వలేదు కానీ బీసీ స్కాలర్షిప్స్ 1500 కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పిందన్నారు.స్కాలర్షిప్స్ ఆన్లైన్ డేట్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన 1500 కోట్ల బీసీ స్కాలర్షిప్స్ ఉపకార వేతనాలు ఏమయ్యాని ఆయన ప్రశ్నించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 200 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,
సమీకృత గురుకులాలు ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు పన్నాగం పన్నుతుందని,
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న నియోజకవర్గాల్లోనే సమకృత గురుకులాల ఏర్పాటు చేశారు కానీ మిగతా నియోజకవర్గాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న సమకృత గురుకులాలను ఆహ్వానిస్తున్నామని కానీ అదే సమయం లో ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న మిగతా గురుకులం పరిస్థితి ఏంటని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించకుండా సమకృత గురుకులాలు ఎలా




నిర్వహిస్తారన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి తండాలో ఒక ప్రభుత్వ పాఠశాలలు కచ్చితంగా ఉండాలనే ఒకవైపు ప్రభుత్వం చెబుతూనే మరోవైపు సమకృత గురుకులాల వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందీ
ప్రతి పాఠశాల పరిపూర్ణ విద్యను అందించగలిగితే ఆయా ప్రాంతాల విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవాల్సిన అవసరం రాదని ఆయా ప్రాంతాల పాఠశాలను మూసివేసే పరిస్థితులు కూడా రాదని గ్రామాల నుండి విద్యార్థులు ఈ గురుకులాలు చేరడం వల్ల ఆయా గ్రామాలలోని పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని అన్నారు గత ప్రభుత్వం కులానికి ఒక గురుకులాలని తీసుకొచ్చి కుల వ్యవస్థ పెంచి పోషించిందని విద్యార్థుల మధ్యన అంతరాలని పెంచిందని అన్నారు.కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టో ఖమ్మం కేంద్రంగా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని తక్షణమే యూనివర్సిటీ ఏర్పాటుకు జిల్లా మంత్రులు చొరవ తీసుకొని హామీను నెరవేర్చాల అన్నారు రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలో యూనివర్సిటీలు ఉన్నాయని ఖమ్మం జిల్లాలో మాత్రమే ఏర్పాటు చేయలేదని 2008లోని నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ ఏర్పాటు చేస్తానని ఖమ్మంలో ప్రకటించి విస్మరించిన విషయాన్ని గుర్తు చేశారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు యూనివర్సిటీ సాధన కోసం దశాబ్దాల కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి మొదలుకొని స్వరాష్ట్రం వరకు ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ప్రజాతంత్ర వాదులు మేధావులు పోరాటాలు నిర్వహిస్తున్న పరిస్థితి ఈ జిల్లాలో ఉంది తక్షణమే ఈ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు చొరవ చూపి ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాల ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.కె నాగులమేర ,శివ నాయక్, వంశీ, జిల్లా నాయకులు మనోజ్ రాకేష్ ప్రతాప్ గోపి రోహిత్ సాయి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట మహెూత్సవంలో ప్రత్యేక పూజలు..

### బిజెపి పార్టీ హిందూ ధర్మ సేన నాయకులు





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

తల్లాడ లో ప్రతిష్టించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి బిజెపి పార్టీ నాయకులు ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మరియు హిందు తెలంగాణ ధర్మసేన కన్వీనర్సుదర్శన్ ప్రసాద్ తివారి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా
వారు మాట్లాడుతూ ఈ తల్లాడలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నటువంటి కమిటీ సభ్యులకు హిందూ సోదరులకు భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దేవాలయాలే ఈ సమాజానికి దిక్సూచి అన్నారు. ఆలయాలే ద్వారానే మన సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువతకి అందించ బడుతున్నవని అన్నారు. ఈ సమాజ ఐక్యతకు ఆలయాలే చిహ్నాలు అని అన్నారు. హిందూ బంధువులు అందరూ కూడా ఈ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించుకొని పూజా కార్యక్రమాలు చేసుకోవడం గొప్పగా భావిస్తున్నామని అన్నారు. తల్లాడ లో ఇక్కడ ఈ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఇక్కడ వారు మమ్మల్ని ఆహ్వానించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హిందూ బంధువులందరికీ కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆపతి వెంకట రామారావు చల్లా నాగులు పెరిక కిరణ్ రాయల రమేష్ గాద కృష్ణారావు తమ్మిశెట్టి కృష్ణ చౌడా నాగేశ్వరరావు ఆలయ కమిటీ వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బాబుకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత...



**ఖమ్మం/వైరా అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఇందిరానగర్ కాలని నివాసి కుక్కల బాబుకు బియ్యం, నిత్యవసర సరుకులు, పండ్లు అందజేశారు. కూరగాయలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న కుక్కల బాబు గత రెండు సంవత్సరాలుగా గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్నారు. బాబు భార్య కూడ అనారోగ్యంతో చనిపోవడం వలన కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మంగళవారం కుక్కల బాబు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జి.వి.రామన్ పుట్టినరోజున ప్రారంభించిన మార్పు స్వచ్ఛంద సంస్థ రెండు వసంతాలు పూర్తి చెసుకుందని, గత రెండు సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి కుక్కల బాబుకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు జి.వి.రోషన్, ఆదూరి ప్రేమ్ కుమార్, పోన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన హత్నూర బిఆర్ఎస్ నాయకులు...



**మెదక్, బ్యూరో, హత్నూర, అక్టోబర్, 15( అక్షరం న్యూస్)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్ రావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షులు అజ్జు వడ్డేపల్లి మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్ సౌకత్ అశ్వక్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### హాజరుకానున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 15:**

మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సెర్ప్ డిఆర్డీఏ ద్వారా నిర్వహించే ధాన కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ప్రారంభించనున్నారని ఐకేపి ఎపియం కె.సారయ్య తెలిపార కార్యక్రమానికి గ్రామ సంఘాల సిఏలు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## తెలగవరం గ్రామంలోమంచినీటి సహాయకుల శిక్షణ...




**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని తెలగావరం గ్రామ రైతు వేదికలో మంచినీటి సహాయకుల
శిక్షణ కార్యక్రమాన్ని రైతు వేదికలో మంగళవారం సత్తుపల్లి ఆర్ డబ్ల్యూఎస్ జయలక్ష్మి, ఏఈ సింధు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో కరెంటు మోటర్లు, విద్యుత్ బోర్డులపై తగు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 18 వరకు జరుగుతుందని అనంతరం మంచినీటి గ్రామ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మిషన్ భగీరథ డి ఈ జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ మండల ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ లు, మంచినీటి సహాయకుల, మిషన్ భగీరథ హెల్పర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటును సాధించిన అక్ష శ్రీవల్లి ని అభినందించిన తాండ్ర





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణానికి చెందిన తమ్మిశెట్టి కృష్ణ స్వప్న దంపతుల కుమార్తె అక్ష శ్రీవల్లి ని అభినందించిన బిజెపి పార్టీ నాయకులు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు హిందూ ధర్మసేన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తివారి ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన నీట్(మెడికల్) ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత పొంది ఉత్తీర్ణత పొంది అత్యుత్తమమైన ర్యాంకును సాధించి ప్రతిమ రిలీఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఓరుగల్లు కాలేజీ నందు మెడికల్ సీటును పొందిన కుమారి అక్ష శ్రీవల్లి ని అభినందించిన భారతీయ జనతా పార్టీ నాయకులు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనము నుండే అక్ష శ్రీవల్లిచదువులలోఎంతో ప్రతిభ కనబరిచి ఇంటర్మీడియట్ వరకు స్థానిక పాఠశాల కళాశాలలోనే చదివి 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకు సాధించి మెడికల్ సీటును సంపాదించిన అక్ష శ్రీవల్లి పేద కుటుంబంలో పుట్టినప్పటికీ చదువుకొనుటకు పేదరికం అడ్డురాదని నిరూపించినది ఆమె అభినందనీయురాలని , అక్షశ్రీవల్లిని ఈ విధంగా తీర్చిదిద్ది ప్రతిభావంతురాలుగా చేసిన తల్లిదండ్రులు ధన్యులని వారికి కూడా అభినందనలు కృతజ్ఞతలు తెలిపినారు అక్షశ్రీవల్లి ఇంకా భవిష్యత్తులో మంచి డాక్టరై సమాజానికి పేద ప్రజలకు ఇతోదికంగా సేవలందించాలని వారు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ తల్లాడ మండల నాయకులు ఆ పతి వెంకట రామారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, గాదె కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వరరావు, రాయల రమేష్, పెరిక కిరణ్,
చల్లా నరేష్, ఎల్లంకి సుధాకర్, స్థానికులు చల్లా కృష్ణయ్య, చౌడా నాగేశ్వరరావు, తల్లిదండ్రులు తమ్మిశెట్టి కృష్ణ స్వప్న వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడాజ్యోతి కి ఏనుకూరులో ఘన స్వాగతం...



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 16( అక్షరంన్యూస్)**


ఈనెల మూడో తేదీన హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీద ప్రారంభమైనసీఎం కప్ క్రీడాజ్యోతి రాష్ట్రంలోని 33 జిల్లాలలో తిరుగుతూ ఈరోజు ఏనుకూరు వద్ద ఖమ్మం జిల్లాలో ప్రవేశించింది. మండల అధికారులు, పాఠశాల విద్యార్థులు క్రీడాజ్యోతి కి స్వాగతం పలికి టార్చి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శేషగిరిరావు , ఎంపీడీవో రమేష్ , డిఎస్ఓ సునీల్ రెడ్డికోచ్, ఆలీ , ఏన్కూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదయ్య , ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నూకల నరేష్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.. మాజీ ఎంపీ నామ

నూకల నరేష్ రెడ్డి గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి ..మాజీ ఎంపీ నామ

నూకల నరేష్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎంపీ నామ





ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెంగ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు నూకల నరేష్ రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు దశ దిన కర్మ సందర్భంగా గ్రామం లో జరిగిన సంస్మరణ సభలో బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ మాట్లాడుతూ తన తండ్రి నామ ముత్తయ్య నుండి నూకల రామచంద్రారెడ్డి కుటుంబంతో ఏర్పడిన అనుబంధం, తర్వాత రామ్ సహాయం సురేందర్ రెడ్డి మరియు నూకల నరేష్ రెడ్డి కుటుంబాలతో కొనసాగిందని చెప్పారు. రాజకీయాల్లో వచ్చిన తర్వాత తెలుగు దేశం పార్టీ లో ఆ తర్వాత టీఆర్ఎస్ పార్టీలోకి చేరిన నూకల నరేష్ రెడ్డి, ఆ పార్టీల్లో అభివృద్ధి కోసం క్రియాశీలకంగా పని చేశారని వివరించారు.

నరేష్ రెడ్డి మరణానికి పది రోజుల ముందు, ఆయన హైదరాబాద్‌లో నామ ఇంటికి వచ్చి దాదాపు రెండు గంటల పాటు పలు విషయాలపై చర్చించిన విషయాని ఈ సందర్భంగా నామ గుర్తుచేసుకున్నారు. నరేష్ రెడ్డి వ్యక్తిత్వం గొప్పదని, దేవుడు మంచి వాళ్లను ముందుగా తీసుకెళ్తాడని అనే సామెత చందంగా నూకల నరేష్ రెడ్డి ని మన నుండి దూరం అవడం చాలా బాధాకరమన్నారు, ఇలా జరుగుతుందని ఎప్పుడు అనుకోలేదని నామ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల చెప్పినట్లు, నరేష్ రెడ్డి పదవి లేకపోయినా ప్రజల అభిమానాన్ని పొందారని, ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసమే తపించేవారని పేర్కొన్నారు. పార్టీలో ఉండగా ఆయనకు పదవి ఇవ్వడానికి తాము చేసిన ప్రయత్నాలను గుర్తుచేసుకున్నారు. నరేష్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ భగవంతుడ్ని ప్రార్థించారు. నామ వెంట మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు,
కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు

# పది రూపాయల నాణెం చెల్లుబాటుపై అపోహలు వద్దు...

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగూడెం ఆధ్వర్యంలో నాణేల చట్టబద్ధతపై ప్రచారం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.15/ అక్షరం న్యూస్**

పదిరూపాయల నాణెం చెల్లుతుందని ఆర్‌బీఐ చెబుతున్నా కొన్ని చోట్ల పది రూపాయల నాణేలు తీసుకునేందుకు పెద్దా, చిన్నా వ్యాపారస్తులు నిరాకరిస్తున్నారు. పది రూపాయల నోటు ఎక్కువగా చెలామణిలో ఉండడంతో, నోటు చిరిగి పోయే అవకాశం కూడా ఎక్కువగా ఉండడంతో 2019లో ఆర్‌బీఐ ప్రవేశపెట్టిన పది రూపాయల నాణేన్నీ విడుదల చేసింది. పది రూపా యల నోటు ఎక్కువ కాలం నాణ్యత, మన్నికగా ఉండదు. దీంతో సుమా రు 20ఏళ్ల పాటు చెలామణిలో మన్నికగా ఉండేలా ఆర్‌బీఐ పది రూపా యల నాణేన్ని అందుబాటులోకి తెచ్చింది.

పది నాణెం పై దుకాణదారులు అవగాహన

పది రూపాయల నాణెం చెల్లుబాటుపై ప్రజల్లో ఉన్న అపోహను తొలగించి, అన్ని వర్గాలతో వాడకంలోకి తెచ్చేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అటు దుకాణదారులు, ఇటు వినియోగదారులకు నమ్మకాన్ని కలిగించి వాటి చలామణి పెంచేందుకు వీలుగా ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగానే కొత్తగూడెం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పది రూపాయలు నాణెం చెల్లుబాటుపై అపోహలు దూరం చేసి, నాణేల చట్టబద్ధతపై అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టింది. బ్యాంకు పరిధిలోని మార్కెట్లు, దుకాణాదారులను బ్యాంకు సిబ్బంది కలిసి వారికి పది రూపాయల నాణెం చలామణికి సంబంధించిన చట్టబద్ధతపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కొత్తగూడెం యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ దేవరాజ్, డిప్యూటీ మేనేజర్లు కే.నవీన్, ప్రవీణ్ కుమార్, హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ కస్టమర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.





# పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ..

ముల్పూరి నారాయణ ,చల్లపల్లి రాధమ్మ లకు నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ...



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

ఖమ్మం పట్టణానికి చెందిన ముల్పూరి నారాయణ ఇటీవల మరణించగా మంగళవారం నాడు నగరం లోని బాలాజీ నగర్ నందు ఉన్న వారి నివాసానికి బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడు ప్రవీణ్, కుమార్తె ప్రశాంతి తో పాటు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అలానే ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని అక్కడే విశ్రాంతి తీసుకుంటున్న డా.వైవీ రామారావు ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్ ఆంధ్రజ్యోతి, డాక్టర్ మిక్కిలినేని విజయకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాకు చెందిన చల్లపల్లి రాధమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి రాధమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం, రాధమ్మ కుమారులు సత్యనారాయణ, సీతారామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్ రావు, శ్రీనివాసరావు, మనవడు చల్లపల్లి రవితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి నామ తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. నామ వెంట కనకమేడల సత్యనారాయణ, నాదెండ్ల సుధాకర్, మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, వాకదాని కోటేశ్వరరావు, అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు,
కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.



# వేముల పూర్ణ కుమారుడుకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం...



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)**

ఖమ్మం పట్టణం లో ప్రముఖ గ్రానైట్ వ్యాపారి వేముల రవికుమార్ సోదరుడు వేముల పూర్ణ, మమత దంపతుల కుమారుడు నవీన్ కుమార్ వివాహం రేపు జరగనుండగా మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని రాపర్తి నగర్ నందు ఉన్న వారి నివాసానికి బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వెళ్లి పెళ్లి కుమారుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాజీ ఎంపీ నామ కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో పలువురు గ్రానైట్ వ్యాపారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేంద్ర, మాజీ సర్పంచ్ శివాజీ పెద్ద గోపవరం, రమేష్ నాయక్, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.



# సమిష్టి నిర్ణయాలకు మోడీ పాతర

మరోమారు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మొన్నటి హర్యానా, కాశ్మీర్ ఎన్నికల్లో మాత్రం బిజెపి హర్యానాలో అధికారం నిలబెట్టుకుంది. ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాబోతున్నాయి. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. ఇదే క్రమంలో జమిలి ఎన్నికలపై ప్రధాని మోడీ పట్టుదలగా ఉన్నారు. ఇలా వరుస ఎన్నికలు నిజంగానే దేశానికి మంచిది కాదు. దేశ ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వరుస ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీలకు లబ్ది చేకూరుస్తున్నాయే తప్ప ప్రజలకు కాదు. దీనిపై ఆలోచన చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందే. ఇకపోతే ప్రధాన నిర్ణయాలన్నీ ఏకపక్షంగా తీసుకోవడం సరికాదు. మిత్రపక్షాలతో పాటు, అఖిలపక్షంలో కూడా చర్చించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. ఇలా ఓ మంచి సంప్రదాయానికి మోడీ శ్రీకారం చుట్టాలి. విపక్షాల అభిప్రాయాలు కూడా స్వీకరించాలి. దేశ ఆర్థికపరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయి. ప్రజలు బతకలేని దుర్భర పరిస్థితులు తరుముకు వస్తున్నాయి. అయినా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరగడం ఘనతగా చాటుకుంటున్నారు. ఇకపోతే ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుంటు న్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించు కోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి సమస్యలపై ఆర్థిక నిపుణులు, విపక్షాలతో చర్చించాలి. దేశం కోసం సమిష్టి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. త్వరలోనే మరిన్ని ఎన్ని కలు రాబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలను బోల్తా కొట్టించే మాటలు తప్ప పటిష్టమైన అభివృద్ధి చర్యలు కానరావడం లేదు. పదేపదే కాంగ్రెస్‌ను ఇంకా విమర్శించడం ద్వారా మోడీ తన అసమర్థతను బయట పెట్టుకుంటున్నారు. జిఎస్టీ వాతలు వద్దు బాబోయ్ అంటున్నా మోడీ చెవికెక్కడం లేదు. జిఎస్టీ సామాన్యుల కు మరణశాసనంగా మారింది. దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే సామాన్యులు బతికి బట్టకట్టడం దుర్లభంగా మారనుంది. పెరుగుతున్న ధరలకు తోడు జిఎస్టీ భారాం అంతాఇంతా కాదు. బిజెపిని ప్రజలు నమ్మనంతగా ఇప్పుడు దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఆయన పదేళ్ల కాలంలో కార్పోరేట్ కంపెనీలు మరింత బలపడుతున్నాయి. పదేళ్ల క్రితం బిజెపి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్న దశలో ..బిజెపి అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం మరింతగా చుట్టుముట్టాయి. పదేళ్ల క్రితం అన్ని వస్తువుల ధరలు పోల్చి చూస్తే మనం ఎంతగా పెరిగాయో అర్థం చేసుకోవచ్చు. ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోతోంది. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మొన్నటి ఎన్నికల్లో కొద్దిమేర ప్రజలు హెచ్చరికలు చేసినా..మోడీ తిరిగి ప్రధాని కావడంతో పాతపద్ధతిలోనే ముందుకు సాగుతున్నారు. విపక్షాల వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్ల నడుచుకున్న తీరుగానే ఇప్పుడు తన పాలనా ధోరణిని కొనసాగిస్తున్నారు. సొంత పార్టీలోనూ మోడీని ఎదరించేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.అయితే తనకు తిరుగు లేదన్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు అవకాశం వచ్చిన సమయంలో తడాఖా చూపుతారు. అప్పుడు నష్టపోయేది మాత్రం బిజెపియే. రానున్న ఎన్నికల్లో తాయిలాలు ప్రకటించే బదులు ప్రజలు ఏ రకంగా ఇబ్బందులు పడుతున్నారో గుర్తించి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. లేకుంటే నడిస్తే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడ

కుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఇక భారతదేశ చరిత్రలో రాజకీయ స్థానం ఉండకపోవచ్చు. అంతిమంగా బిజెపిని నమ్మడం అన్నది ఇక భ్రమ కాగలదు. ఇక దిక్కు లేక మళ్లీ ప్రజలు కాంగ్రెస్‌నో లేదా ఇతర మిత్రపక్షాల కూటమికో అధికారం అప్పగిస్తారు. పప్పుముద్దగా రాహుల్‌ను అభివర్ణించినా...భారత్ జోడో యాత్రతో ప్రజల్లో కదలిక తెచ్చారు. అనూహ్యంగా ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌ను తీసుకుని రాగలిగారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కూర్చున్నారు. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి, వారి సమస్యలను ఆకళింపు చేసుకుని పనిచేయడం నేర్చుకోవాలి. ఇకపోతే ఇప్పుడు మోడీని వ్యతిరేకించే పార్టీల్లో ఐక్యత వస్తోంది. ఇది కాంగ్రెస్‌కు వరం కానుంది. వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాల నేతలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాధి నేతలకు ప్రాధాన్యం దక్కడం లేదు. చంద్రబాబుకు కొద్దో గొప్పో అవకాశం ఇప్పుడు వస్తోంది. గతంలో ఇలాంటి అవకాశం ఎలాగూ లేదు. కూటమినుంచి పార్టీలు తప్పుకుంటే బీజేపీ ఏకాకి కాక తప్పదు. కూలి పోవడానికి కూడా సమయం పట్టదు. అయితే బిజెపిలో నిర్ణయాలు తీసుకుంటున్న మోడీ, అమిత్‌షాలు దీనిని గుర్తించి పాలనా వ్యవహారాల్లో మార్పులకు సిద్ధపడాలి.ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి నుంచి బయటపడాలి. ఎన్‌డిఎ పక్షాలకు విలువ ఇవ్వడం నేర్చుకోవాలి. మోదీ వైఖరి అంటే ఇష్టపడని ఎంపీలు, మంత్రులు బీజేపీలో ఉన్నప్పటికీ వారు ప్రభుత్వాన్ని పడగొట్టుకోవాలని అనుకోవడం లేదు. బీజేపీ సంకీర్ణధర్మాన్ని పాటించి, సమిష్టి నిర్ణయాలకు పెద్దపీట వేయాలి. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న జిఎస్టీ, ధరల వంటి సమస్యలను ఎన్‌డిఎ పక్షాలతో చర్చించాలి. అప్పుడే ప్రజలకు మేలు జరగగలదు.

# నిస్వార్థ సేవకుడు...మన అబ్దుల్ కలాం

## జయంతి సందర్భంగా నివాళి



చెన్నై,అక్టోబర్15: నిరాడంబరంగా, నిస్వార్థంగా జీవితం గడపడం అన్నది మహాత్ములకు మాత్రమే సాధ్యం. ఉన్నత పదవుల్లో ఉంటూ అతి సామాన్యంగా జీవితం గడపడం రుషితుల్యులకు మాత్రమే సాధ్యం. అలాంటి వారిలో దివంగత అబ్దుల్ కాలమ్ ఒకరు. ఆయన జీవితం తెరిచిన పుస్తకం. ఎంతో సాదాసీదాగా ప్రజలతో..ప్రజల కోసం జీవించిన మహానుభావుడిగా పేరొందారు. రాష్ట్రపతి పదవిని ఓ సేవకుడిగా భావించి పని చేశారు. పుట్టినప్పుడు ఏమీ లేదని..పోయేప్పుడు ఏమీ ఉండదన్న సత్యం తెలిసిన జ్ఞాని ఆయన. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందించాడు. భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కలామ్ 3వ వారు. ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981లో పద్మ భూషణ్, పద్మ విభూషణ్‌తో సత్కరించింది. 2015 జూలై 27న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ షిల్లాంగ్‌లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కలామ్ (83) తీవ్ర గుండెపోటుతో కుప్పకూలి మరణించారు. ఎ.పి.జె. అబ్దుల్ కలాం 1931 అక్టోబరు 15 తమిళ నాడులోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తండ్రి జైనులబ్దీన్, పడవ యజమాని. తల్లి ఆషియమ్మ గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించారు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవ టానికి తపన పడేవాడు. ఎక్కువ సమయం కష్టపడేవాడు. రామనాథపురం స్క్వార్ట్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో చేరి, 1954లో భౌతికశాస్త్రంలో, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగులో పట్టా పొందారు. కలామ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డివో) వారి ఏరోనాటికల్ డెవెలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరాడు. కలామ్ భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చెయ్యటం ద్వారా తన వృత్తిని ప్రారంభించారు. కానీ డిఆర్‌డివోలో ఉద్యోగం చేయడంతో అతను సంతృప్తి చెందలేదు. తర్వాత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పనిచేశాడు. 1980 జులైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. 1970, 1990 మధ్య కాలంలో, కలామ్ పిఎస్ఎల్‌వి, ఎస్ఎల్‌వి-÷-ఖళఖ్ల ప్రాజెక్టుల అభివృద్ధికి పనిచేశారు. ఈ రెండు ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయి. ఎస్ఎల్‌వి రాకెట్ ఉపయోగించి రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం ఇస్రో చరిత్రలో మైలురాయి. 1992 జులై నుంచి 1999 డిసెంబరు వరకు ప్రధానమంత్రి శాస్త్ర సలహాదారుగా, డిఆర్‌డివో ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్ అణు పరీక్షల్లో కలాం రాజకీయ, సాంకేతిక పాత్ర
నిర్వహించారు. ఈ అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి. కలామ్ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడంలోనూ కృషిచేశారు.

# డిఎస్సీకి ఎంపికైన వారికి నిరీక్షణ

## పోస్టింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ వాయిదా

హైదరాబాద్,అక్టోబర్15: తెలంగాణ డీఎస్సీ 2024 లో ఎంపికై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్న నిరుద్యోగ యువతకు కొంత నిరీక్షణ తప్పేలా లేదు. ఉపాధ్యాయ పోస్టింగ్ కేటాయించేందుకు నిర్వహించే కౌన్సెలింగ్ వాయిదా పడింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాల్సిన కౌన్సెలింగ్ కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని విద్యాశాఖ తెలిపింది. ఈ మధ్య విడుల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించిన వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. ఈ పత్రాలు తీసుకున్న 10,006 మందికి మంగళవారం నుంచి పోస్టింగ్ అలాట్ చేయాల్సి ఉంది. అయితే ఈ పక్రియను వాయిదా వేస్తున్నట్టు విద్యాశాఖ వెల్లడించింది. డీఈవో ఆఫీస్‌లకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా సమాచారం ఇచ్చారు. కొత్త తేదీలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. జిల్లాలకు సంబంధించిన డాటా ఇంకా పూర్తిస్థాయిలో రాకపోవడంతో ప్రస్తుతానికి కౌన్సెలింగ్ వాయిదా వేసినట్టు అధికారులు తెలిపారు. డాటా వచ్చిన వెంటనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్నారు. ఒకట్రెండు రోజుల్లోనే ప్రకటన ఉంటుందని అంటున్నారు. జిల్లాలో కౌన్సిలింగ్ నిర్వహించాలి అంటే వివిధ జిల్లాలో ఉన్న వేకెన్సీలు, స్కూళ్ల డాటా లేటెస్ట్ ఉండాలి. దాన్ని ఇంటిగ్రేట్ చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ పక్రియ పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ డాటా లేకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తే గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.

## పెద్దపల్లి జిల్లాలో పత్తి కొనుగోళ్లకు రంగం సిద్ధం

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులలో 2024 25 వ సంవత్సరంనకు గాను కనీస మద్దతు ధరపై భారత పత్తి సంస్థ వారు పత్తిని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారని పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఖరీఫ్ 2024-25 సీజన్ కు గాను సుమారు 51,000 ఎకరాలలో పత్తి పంట సాగైనదని దాదాపు 4,70,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా కలదు.పత్తి పంట ఈ నెలాఖరు నుంచి మార్కెట్కు తీసుకురావడం ప్రారంభం అవుతుందని తెలిపారు.జిల్లాలో 3 మార్కెట్ల పరిధిలో 4 జిన్నింగ్ మిల్లులు... అనగా పెద్దపల్లి మార్కెట్ పరిధిలో రెండు, సుల్తానాబాద్ మార్కెట్ పరిధిలో ఒకటి, మరియు కమాన్పూర్ మార్కెట్ పరిధిలో ఒకటి జిన్నింగ్ మిల్లులు కలవు.జిల్లా కలెక్టర్ గారు జిల్లాలోని అన్ని జిమ్మింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేయడం జరిగినది. పత్తి కనీస మద్దతు ధర 7521 ఒక క్వింటాల్కి (8% తేమ) నిర్ణయించబడినది. ప్రైవేటుపరంగా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సిసిఐ వారు కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు ఏర్పాట్లు చేయుటకు సర్వం సిద్ధంగా ఉన్నారు. సీసీఐ వారు పత్తి యొక్క తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉంటే మాత్రమే పత్తిని కొనుగోలు చేయుదురు. కావున జిల్లాలోని పత్తి రైతులందరూ ఇట్టి విషయాన్ని గమనించి పత్తి యొక్క ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు తమ పత్తిని ఎనిమిది నుంచి 12% తేమ ఉండేటట్టు చూసినట్లయితే, అట్టి పత్తిని జిల్లాలోని నాలుగు జిన్నింగ్ మిల్లు కేంద్రాల వద్ద సిసిఐ ద్వారా కొనుగోలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

## మచ్చేందర్ ను సన్మానించిన బీఆర్ఎస్ లీడర్లు

**మెదక్ బ్యూరో, కల్హేర్, అక్టోబర్ 15(అక్షరం న్యూస్):**



గుబ్బపు మచ్చేందర్ ఫౌండేషన్ ఛైర్మెన్ మచ్చేందర్ స్వగృహంలో మర్యాద పూ ర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన శంకరంపేట్ - అ మండలంలోని కొత్తపేట్ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగమేశ్వర్ సుధాకర్ ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మీరు నేడు మన నియోజకవర్గంలో చేస్తున్న సేవలు చూస్తూనే ఉన్నాం మీరు ఇలాగే ముందుకు సాగండి మీ అడుగుల్లో మేము తోడై ఉంటాం అని మద్దత్తు తెలిపినారు.

## అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**కొడకండ్ల,అక్టోబర్15(అక్షరం న్యూస్):**

కొడకండ్ల మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం రోజున అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







**కొడకండ్ల,అక్టోబర్15(అక్షరం న్యూస్):**

తొర్రూరు పట్టణ కేంద్రంలో గత కొద్దిరోజుల క్రితం నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వెళ్ళి ప్రమాదవశాత్తు స్టేజి కూలి తీవ్రంగా గాయపడిన పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి వైద్యుల పరిరక్షణలో శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటుండుగ కొడకండ్ల మండలం కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కొడకండ్ల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఝాన్సీ రెడ్డిని పరామర్శించి త్వరలోనే కోలుకొని ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,కొడకండ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐతే రాజు,కొడకండ్ల టౌన్ మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, మసురం మనోహర్,మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య,సీనియర్ నాయకులు దేశ గాని నాగరాజు,వెంకట్రామ్, గొల్లపల్లి దేవేందర్,మొకిరాల యాకేష్,తండా రమేష్,అందె ఎల్లయ్య,అందె మల్లేష్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్,యుగంధర్ రెడ్డి,సోమన్న,సుధీర్ నాయక్, మహేష్ నాయక్,మచ్చ మల్లేష్, శ్రీనివాస్,రవికుమార్,బిక్షపతి, సిద్దు నాయక్,పెంతాల సురేందర్ రెడ్డి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యాల నియంత్రణకు

# కట్టుదిట్టమైన చర్యలు



**.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు**
**గంజాయి తో పాటు గుడుంబా నివారణకు చర్యలు**
**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -15 అక్షరం న్యూస్**

జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు.విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల పక్షపాతి కామ్రేడ్ ప్రొఫెసర్ సాయి బాబాకు జోహార్లు

**సాయిబాబా ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనే -అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించిన పెద్దపల్లి జిల్లా ప్రజా సంఘాల నాయకులు**




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 15 అక్షరం న్యూస్**

పీడిత ప్రజల పక్షపాతి మేధావి కామ్రేడ్ ప్రొఫెసర్ జిఎన్ సాయి బాబా అనారోగ్య కారణాలతో ఎన్ఐఎంఎస్ నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హైదరాబాద్ నందు తేది 12 అక్టోబర్ 2024 న అమరత్వం చెందిడం జరిగింది హైదరాబాద్ లోని తన స్వగృహంలో కామ్రేడ్ ప్రొఫెసర్ సాయిబాబా మృతదేహం వద్ద పెద్దపల్లి జిల్లాకు చెందిన వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేసారు సాయి బాబా కుటుంబ సభ్యులు తన మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాద్ వారికీ అందజేశారు ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు ప్రో.సాయిబాబా లేని లోటు ప్రజా ఉద్యమాలకు పీడిత ప్రజలకు తీరని లోటని కానీ ప్రజలే చరిత్ర నిర్మాతలని ప్రో.సాయిబాబా ఆశయాలను కొనసాగించడమే సాయిబాబాకు మన మిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొంటూ సహచరి వసంత కుమార్తె మంజీరా కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు మౌలాలి లోని సాయిబాబా ఇంటి నుండి గాంధీ హాస్పిటల్ వరకు జరిగిన అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు వేలాదిగా ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పార్టీల నాయకులు సాయిబాబా అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు పెద్దపల్లి జిల్లా నుండి పౌరహక్కుల సంఘం నాయకులు మాధన కుమార స్వామి శ్రీపతి రాజగోపాల్ నారా వినోద్ బొడ్డుపల్లి రవి విరసం నాయకులు బాలసాని రాజయ్య రైతు సంఘం నాయకులు ముదిమాడుగుల మల్లన్న ఎరుకల రాజన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు గుమ్మడి కొమురయ్య గాండ్ల మల్లేశం దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు రామిల్ల బాపు బూపెల్లి సుధాకర్ కొంతం రాజు స్వామి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఓపి విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఔట్ పేషెంట్ విధుల సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తే కఠిన చర్యలు -జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -15 అక్షరం న్యూస్**



ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి ,మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోని అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ కౌంటర్లు, వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఔట్ పేషంట్ చాంబర్ లలో లిస్ట్ పేర్కొన్న ప్రకారం 4 వైద్యులు 12.40 నిమిషాలకు అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను కలెక్టర్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.వివిధ డాక్టర్లు ఏ రకమైన లీవ్ లో ఉన్నారో అడిగి తెలుసుకున్నారులీవ్స్ గురించి ముందుగా సూపరింటెండెంట్ కి ఇన్ఫర్మేషన్ ఇచ్చి సాంక్షన్ చేయించుకోవాలని తెలిపారు.విధులకు హాజరుకాని వైద్యులు తనను కలెక్టరేట్లో సాయంత్రం 4 గంటలకు కలవాలని కలెక్టర్ ఆదేశించారు.ాప్రభుత్వ ఆసుపత్రులలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని, ఔట్ పేషెంట్ విధుల సమయంలో వైద్యులు తమ ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తున్నట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయడానికి కూడా వెనకాడమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బసంత్ నగర్ జడ్పీ స్కూల్కు పూర్వ విద్యార్థులు కుర్చీలు సౌండ్ సిస్టం బహుకరణ

**జ్యోతి నగర్ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అల్లుమ్మి..2024 మెగా ఆత్మీయ సమ్మేళనం సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం బసంత్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ పాత విద్యార్థులు తాము చదువుకున్న స్కూలుకు 30 కుర్చీలు... కార్డు లెస్ మౌత్ సౌండ్ సిస్టం బహుకరించారు. పూర్వ విద్యార్థులు.. కలవల రామస్వామి... జి తిరుమల.... దేవి లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో... పూర్వ విద్యార్థులు ఎండి ఫసియోద్దీన్... తాటిపాముల రమేష్... పరిచవేని శ్రీనివాస్.. తోడేటి రవికుమార్.. దాడి మహేష్... ఓ లక్ష్మీ నరసయ్య... రేండ్ల శ్రీనివాస్... దార వీణ రాజు.కెఎఫ్టి శంకర్.. ఎండి తాజుద్దీన్.. ఆంజనేయులు.. ఎం కనకయ్య బోర్ల కనకయ్యగుండేటి రామ్మూర్తి... మాదాసు భూమన్న.. తాటిపాముల కిషన్ దాసరి శంకర్. గణపతి శ్రీనివాస్.. నగునూరి లక్ష్మణ్.. బుర్ర తిరుపతి గౌడ్.. రవి.. మడక కనకయ్య.. కే లింగయ్య.. శ్రీనివాస్.. పెరుమాండ్ల రమేష్..ఇంకా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## గ్రామాలలో దోమకాటు వ్యాధులపై అవగాహన, నివారణ చర్యలు



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 15(అక్షరం న్యూస్)**

బిజినపల్లి మండల పరిధిలోని వెలుగొండ,వట్టెం,శాయిన్ పల్లి గ్రామాలలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు అనుగుణంగా దోమకాటు వ్యాధులపై అవగాహన ఆంటీ లార్వా ఆపరేషన్ ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలతో మంగళ వారం నిర్వహించినట్లు బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎం. శివకుమార్ తెలిపారు. దోమకాటుతో మలేరియా, చికున్ గునియా,డెంగ్యూ, మెదడువాపు,బోదకాలు వ్యాధులు మాత్రమే సోకుతాయని అన్నారు. గ్రామాలలో ప్రతి కుటుంబం నీటిని మరగకాచి చల్లార్చి వడపోసి తాగాలని సూచించారు.కలుషిత నీటి వల్ల వాంతులు విరేచనాలు, కడుపునొప్పి,పసిరికలు వ్యాధులు చూస్తాయని, జ్వర పీడితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.టెస్ట్ నిర్వహణ అనంతరం తెలంగాణ డయాగ్నస్టిక్ ద్వారా రక్త పరీక్షల రిపోర్టు సూచించిన సెల్నెంబర్ కు లింకు వస్తున్నట్లు తెలిపారు.రోగులు ఆసుపత్రికి వచ్చే సమయంలో ఆధార్ కార్డు సెల్ నెంబర్ తప్పనిసరిగా వెంటబెట్టుకొని రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ రవళి ఆరోగ్య విస్తీర్ణ అధికారి రమేష్ కుమార్ సూపర్వైజర్ అశోక్,ఆరోగ్య కార్యకర్త బేబిఉమ,మీనాకుమారి,రామలింగమ్మ,శ్వేత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో మహిళల భద్రతకు ప్రాధాన్యత లేదు

### ... మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

### ... సాఫ్ట్వేర్ ఉద్యోగులపై అత్యాచార ఘటన పై స్పందన

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 15 అక్షరం న్యూస్**



గచ్చిబౌలిలో ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగినిపై ఇద్దరు యువకులు అత్యాచారం పై స్పందించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సంఘటన పై చాలా విచారాన్ని వ్యక్తం చేశారు..రాష్ట్రంలో పూర్తిగా చేత కానీ ప్రభుత్వం నడుస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రక్షణ కరువైంది అన్నారు.లిఇందిరమ్మ రాజ్యమని ఊదరగొట్టడమే తప్పా , మహిళల భద్రతకు ప్రాధాన్యం లేదు'లితొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో అత్యాచారాలు, హత్యలు పెరిగి శాంతిభద్రతలు లోపించాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు..!కాంగ్రెస్? పాలనలో వేలకు పైగా అత్యాచారాలు జరిగాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు..!ముఖ్యమంత్రి మాటిమాటికీ డిల్లీ వెళుతుంటే, ముఖ్యమంత్రి తెలంగాణ కి ముఖ్యమంత్రా, లేదా డిల్లీకి ముఖ్యమంత్రా అర్థం కావడం లేదన్నారు..!భారత దేశంలో 78.వ ఇండిపెండెన్స్ డే వచ్చినా ఇంకా మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రం రాలేదు అన్నారు.. ఒంటరి మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి..!కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన కూడా మహిళలపై దాడులు మాత్రం ఆగడంలేదు. పోక్సో, నిర్భయ వంటి కఠిన చట్టాలు అమలు పరుస్తున్న కూడా కామాంధులు మాత్రం మారడంలేదు. ప్రతి చోట అమ్మాయిలపై వేధింపుల ఘటనలు వార్తలలో ఉంటున్నారు.కెసిఆర్ ప్రభుత్వంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. షీ టీమ్స్, సఖి భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి భద్రత కల్పించిందని గుర్తు చేశారు..!హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఇప్పటికే చాలా సార్లు విఫలం అవుతూనే ఉన్నారని విమర్శించారు..!లిప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇక మీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ను అభినందించిన

### భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ..





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 15( అక్షరంన్యూస్)**

సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ సందర్భంగా కొత్తగుడెం చేరుకున్నా స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ చైర్మన్ శ్రీ కె.శివ సేన రెడ్డి ని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ యుగంధరెడ్డి ,జనరల్ సెక్రటరి కె.మహిధర్ ,కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద ,జిల్లా వాలీ బాల్ బాద్యులు వై .వెంకటేశ్వరావు శాలువా తో సత్కరించి ర్యాలీ లో పాల్గునవలసిందిగా అహ్వానించారు. ఈ సందర్బంగా డాక్టర్ యుగంధరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా లో క్రీడా అసోసియేషన్ లు చేస్తున్నా కృషి మరియు క్రిడాకారులు సాధిస్తున్న విజయాలను వివరించారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ జిల్లా లో అథ్లెటిక్ ట్రక్ , హాకీ ,ఫుట్ బాల్ మరియు ఇండోర్ గేమ్స్ ఆవశ్యకత ను ,కోచ్ ల నియామకాన్ని , అవసరాన్ని వివరించారు. వీటికి సానుకూలంగా స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివ సేనా రెడ్డి మాట్లడుతూ కొత్త కోచ్ పోస్టులు కు త్వరలో నోటిఫికేషన్ ఉంటుందని ,జిల్లా ల లో క్రీడా మైదానాల అభివృద్ధి కి కృషి చేస్తున్నామని అంతేకాక అంతర్ జాతియ స్థాయి పతకాలు సాదించిన క్రీడాకారులకు తగిన ప్రోస్తకాలు కల్పిస్తామని తెలిపారు .

## నూతన ఆవిష్కరణలతో యువత ఉన్నత శిఖరాలను అందుకోవాలి

### - విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రధానంలో డాక్టర్ విజయ



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్15 అక్షరం న్యూస్బీ**

మారుతున్న కాలానికి అనుగుణంగా యువత కొత్తకొత్త ఆవిష్కరణలను సమాజానికి పరిచయం చేయాలని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు విజయ అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లిలోని రంగంపల్లిలో గల ద ఫుడ్ ప్రాజెక్ట్ కాఫెటేరియాలో పదిరోజుల ఇంటర్న్షిప్ పూర్తి చేసిన సుల్తానాబాద్ కెజిబివి విద్యార్థులకు మంగళవారం పదవవార్డు కౌన్సిలర్ గాదె మాధవితో కలిసి సర్టిఫికేట్ల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రస్తుత పరిస్తితుల్లో స్వయం ఉపాధిని మించిన ఆదాయ మార్గం మరోటి లేదన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలతో పాటు మరింత నైపుణ్యాన్ని అలవరుచుకోవాల్ని కోరారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ శిక్షకురాలు అఖిల మాట్లాడుతూ, ఈరోజుల్లో కస్టమైజ్ కేకులకు చాలా డిమాండ్ ఉందని, కేక్ లేకుండా వేడుక లేదని తెలిపారు. నాణ్యమైన కేకుల తయారీ పట్ల అవగాహన పెంచుకున్నట్లయితే మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. స్వయం ఉపాధిలో మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించినట్లు అఖిల తెలిపారు. హైద్రాబాదు వంటి నగరాల్లో ఇదే శిక్షణకు రూ.40వేల వరకు ఫీజు ఉంటుందన్నారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి వొకేషనల్ ట్రైనర్ పల్లవి, విద్యార్థులు సాయి నిఖిత, అశ్రిత, అక్షయ, స్వాతి, రోషిణి, స్పందన, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ నిర్వహణకు

### అనువైన స్థలం కేటాయించండి

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్15 అక్షరం న్యూస్:**



మండల కేంద్రంలోని పాండవుల గుట్ట వద్ద నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ఏ విధంగా నైతే వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉంటుందో అదేవిధంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి వ్యవసాయ మార్కెట్ను ఏర్పాటు చేయడం జరిగినది. కానీ ఆ వ్యవసాయ మార్కెట్లో మౌలిక వసతులు త్రాగడానికి నీరు, రైతులు సేద తీరడానికి షెడ్, రైతులకు ఇబ్బందులు వచ్చినప్పుడు అధికారులకు గానీ చైర్మన్ కు కలవడానికి సంబంధిత కార్యాలయము కానీ, మార్కెట్ యార్డులో వెలగడానికి లైట్లు గాని తగినన్ని వసతులు లేక రైతులు ప్రతి సంవత్సరం ఇబ్బందులకు గురవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు అని పలువురు రైతులు అనుకుంటున్నారు. మార్కెట్ యార్డులో రెండు గోదాములు, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్ వంటి వాటికే యార్డులో ఉన్నటువంటి స్థలంలో 75% వాటికే పోగా మిగతా 25% స్థలంలో వడ్లు పోయడానికి గాని తూకం వేసిన బస్తాలను నిలువ ఉంచడానికి గాని స్థలం లేక ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని, ప్రైవేటు పాఠశాల మైదానాన్ని, దర్గా వద్ద ఉన్న స్థలాన్ని, సబ్ స్టేషన్ ప్రక్కన ఉన్న స్థలాలను వాడుకోవాల్సి వస్తుంది. కాలేజీలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలకు ఇబ్బందులకు గురవుతున్న తాత్కాలికంగా చేయడం జరుగుతుంది తప్ప శాశ్వత పరిష్కారం లేక దానికి తోడుగా మార్కెట్ యార్డ్ మధ్యలో నుండి లెవెన్ కె.వి వైర్లు మొట్లపల్లి ఫీడర్ వెళ్తున్న మార్కెట్లో కొనుగోలు కేంద్రం ఏర్పడ్డప్పుడు మాత్రమే సంబంధిత అధికారులకు నాయకులకు మార్కెట్ సిబ్బంది గానీ కొనుగోలు సిబ్బంది కానీ హమాలి కార్మికులు విద్యుత్ వైర్లతో ప్రమాదం పొంచి ఉందని చెప్పినా కూడా పట్టించుకోవడం లేదు అనే విమర్శలు వచ్చిన తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను భయం గుప్పిట్లో నడిపించాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గాని అత్యంత అవసరమైనటువంటి మార్కెట్ యార్డును సందర్శించి వాటిలో ఉన్నటువంటి లోటుపాట్లను గమనించి ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుండి అయినా పట్టించుకోని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారని పలువురు రైతులు కోరుకుంటున్నారు. మార్కెట్ యార్డ్ కు వెనకాల స్థలాన్ని కేటాయించిన అప్పుడప్పుడు ఇసుకలో లారీలు దిగబడడం ఇటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని లారీలు రాకపోవడం రైతుల కు సంబంధించిన తూకం వేసిన బస్తాలు షిఫ్టింగ్ కాకపోవడంతో తరుగువచ్చిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఫైనల్ విజేతగా ఏడూళ్లబయ్యారం ....

### - రన్నర్స్ గా నిలిచిన పినపాక ...- మూడవ స్థానంలో కూనవరం (మణుగూరు)

### - నాలుగో స్థానంలో నిలిచిన గోపాలరావుపేట - ముఖ్య అతిథులుగా విచ్చేసినప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి...





**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, అక్టోబర్ 15(అక్షరంన్యూస్):**

మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో నిర్వహించిన ఆరు మండలాల స్థాయి దసరా క్రికెట్ మెగా టోర్నమెంట్ మంగళవారం తో ఘనంగా ముగిశాయి. 15 రోజులుగా ఉత్కంఠ గా బరితంగా కొనసాగి నేటితో విజయవంతంగా ముగిశాయి. ఈ టోర్నీలో 50 జట్లు పాల్గొన్నాయి. తుది పోరులో బయ్యారం టీం వర్సెస్ పినపాక జట్లు ఫైనల్లో నిలిచాయి. మధ్యాహ్నం 3 గంటలకు కొనసాగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా బయ్యారం వారు నిలిచారు. విజేతకు30,000/- ఒసీల్డ్ రెండో స్థానంలో పినపాక వారు నిలిచిన వారికి ద్వితీయ బహుమతి 15,000/- ఒసీల్డ్ ఈ రెండు బహుమతులను పోలోజు రామయ్య గారి జ్ఞాపకార్థంగా వారి కుమారులు పివీ చారి , మనువల్లు శ్యాంప్రసాద్ ప్రధానం చేశారు. మూడోవ బహుమతిని 10,000/-ఒసీల్డ్ బండారి శ్యాంప్రసాద్ (అసిస్టెంట్ జనరల్ మేనేజర్ యూనియన్ బ్యాంక్) వారి తండ్రి గారు బండారు సమ్మయ్య అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డను టోర్నీలో ఉత్తమ ఆట ప్రదర్శించిన గోపాలరావుపేట జట్టు ప్లేయర్ ఆల్ రౌండర్ కూనారపు రామ్ కిషోర్ కి చందా కాంతారావు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు 3000 రు" అందించారు.ఈ టోర్నీ కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీ చారి మాట్లాడుతూ గెలుపు ఓటములు అనేది సహజమని అన్నారు. జీవితం అనేది క్రికెట్ లాంటిది అని గెలుపు ఓటములనేది జీవితంలో కూడా ఎదురవుతాయి అన్నారు. ఓడినవారు పొరపాట్లు ఎక్కడ చేశారనేది సరి చేసుకోవాలన్నారు. సొంత గ్రామమైన మా గోపాలరావుపేటలో ఇంత ఘనంగా టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. నాన్నగారి జ్ఞాపకార్థంగా బహుమతులు ప్రధానం చేయడం ఆనందంగా ఉంది అన్నారు. అలాగే గోపాలరావుపేటలో నలుగురికి ఉపయోగపడే పని ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నా సొంత గ్రామానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా ఎంత ఎత్తు ఎదిగిన పుట్టిన ఊరు ని మనం ఎక్కడి నుండి ఏ స్థానానికి వచ్చామనేది మర్చిపోకూడదని అన్నారు. అందరూ తమ బాటలో నడవాలని తెలిపారు. విజేతలుగా నిలిచిన జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.నిర్వహణ కమిటీని అభినందించారు యువతకు క్రీడలతోటే ఉల్లాసమని క్రీడలతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ తుది పోరు వీక్షించుటకు విచ్చేసిన క్రీడాకారులకు అభిమానులకు చక్కటి రుచికరమైన భోజనం అందించిన శ్రీ చైతన్య స్కూల్స్ డైరెక్టర్ బొలిశెట్టి కృష్ణగారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ టోర్నీ కి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు,గ్రామపెద్దలందరికి కూడా ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూరా నరసింహారావు,కూనరపు సత్యనారాయణ,బండారు సమ్మయ్య, బొలిశెట్టి ప్రభాకర్ పినపాక మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరావు, కటకం గణేష్,ఊడుగుల రామచంద్రు,కూనారపు రాము, ఊడుగుల ఐలయ్య,కొంపెల్లి నాగేశ్వరరావు, పోలిశెట్టి సత్తి బాబు,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ చివరి నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నవంబర్ 15 నాటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలి**

**నవంబర్ చివరి నాటికి రామగుండంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అలాట్మెంట్ చేయాలి**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -15 అక్షరం న్యూస్**

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, పెద్దపల్లి పట్టణంలో చందపల్లి, రాంపల్లి కాలని లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతుల (త్రాగు నీరు, విద్యుత్, డ్రైనేజీ) కల్పనకు డి.ఎం.ఎఫ్.టి ద్వారా నిధులు మంజూరు చేసామని, ఈ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశం చేసే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం లబ్ధిదారులు కొత్త గృహాలలో జరుపుకునేలా చూడాలని కలెక్టర్ పెద్దపల్లి కమిషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా నవంబర్ 15 నాటికి రాంపల్లి, చందనపల్లి కాలనీలకు త్రాగునీటి సరఫరా జరగాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరంలో 580 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ ఉన్న 90 ఇండ్ల చివరి పనులు నవంబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నవంబర్ చివరి నాటికి లబ్ధిదారులకు ఇండ్ల అలాట్మెంట్ పూర్తి కావాలని అన్నారు. ఓదెల, శ్రీరాంపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులకు విద్యుత్ సరఫరా మొదలగు వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ ఈఈ ఆర్ %డ%బీ ను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డబుల్ రూమ్ ఇండ్ల నోడల్ అధికారి ఈఈ పంచాయతీ రాజ్, ఈఈ పబ్లిక్ హెల్త్, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే పిఆర్ఓ ను పరామర్శించిన కోరుకంటి చందర్

**జ్యోతి నగర్ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ పిఆర్ఓ గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అంతర్గాం మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ కే శ్రీనివాస్ తండ్రి లింగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు కమలాపూర్ మండలం లో ని భీంపెల్లి లో వారి స్వగృహం లో కోరుకంటి చందర్ పరామర్శించారు. ఆయన వెంట .పెంట రాజేష్.పాముకుంట్ల భాస్కర్.కౌటం బాబు తదితరులు ఉన్నారు.

# యోగా గ్రంధాన్ని పరిశీలించి ప్రశంసించిన చిన్న జీయర్ స్వామి



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 15 అక్షరం న్యూస్**

40కి పైగా పుస్తకాలు కరాటే తెలుగు భాష యోగ శాస్త్రంపై రచించిన సంపత్ కుమార్ ను శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు మరియు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సంపత్ రచించిన 43వ యోగ గ్రంథాన్ని విశేషంగా ప్రశంసించి మంగళా శాసనాలు అందించారు ముచ్చింతల్లోని స్వామి వారి కుటీరంలో విశ్వమంగళ యోగ గ్రంథాన్ని చిన్న జీయర్ స్వామి పరిశీలించి ఇది ఒక అద్భుతమైన గ్రంథం అని ప్రశంసించారు శ్రీ భాష్యకర సిద్ధాంత పీఠాధిపతులు శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు యోగశాస్త్రం పైన విశేషకృషి చేసి 44 గ్రంథాలు రచించిన సంపద్యోగి ఇంకా మరెన్నో గ్రంథాలు రాసి సాహిత్య రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు

# కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

**రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్**

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 15 అక్షరం న్యూస్**




తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పిజి కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ డిపిడిపియంఏ పిలుపు మేరకు సోమవారం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ మరియు పిజి కళాశాలలను నిరవధిక బంద్ లో భాగంగా పెద్దపల్లి జిల్లాలో అన్ని డిగ్రీ కళాశాలలు బంద్ పటిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా కళాశాలల ఫీజు బకాయిలు ఆర్ టిఎఫ్ లు చెల్లించకపోవడం వల్ల కళాశాల నిర్వహణ భారంగా మారిందనీ కళాశాల కిరాయిలు కరెంట్ బిల్లులు ఇతర పన్నులు మరియు సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించక పోవడం వలన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు ఈ విధంగా రాష్ట్రం మొత్తంలో కొన్ని వేల కోట్ల రూపాయల రీ ఇంబర్స్మెంట్ బకాయిలు మంజూరు చేయని మూలంగా నేడు తెలంగాణ వ్యాప్తంగా కళాశాలలన్నీ ఆర్థిక సమస్యల కారణంగా మూసివేసుకునే పరిస్థితి వచ్చిందనీ తద్వారా కొన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారే అవకాశం ఉందన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆయా కళాశాలల గత 3 సంవత్సరాల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేసి కళాశాలల యాజమాన్యాలకు సిబ్బంది జీవితాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మానసిక ఒత్తిడికి గురికావద్దు

**-ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకొని రండి ...**

**- ప్రతి గురువారం పోలీసు అధికారులు,సిబ్బంది తమ సమస్యల పరిష్కారానికై నేరుగా సంప్రదించవచ్చు..**

**-జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో ఎస్పీ రోహిత్ రాజు ..**






**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/అక్టోబర్15/అక్షరం న్యూస్ :**

పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది చిన్న చిన్న కారణాలు, సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో బాధ పెట్టాయని, క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తులు, వరదల సమయంలో విధులు,,మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం, గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీకి తెలుపుకున్నారు. వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.

# సంతకం పెట్టాలంటే అడిగింది ఇవ్వాల్సిందే...

**ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ డాక్టర్లే... ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం...**



**అక్షరంన్యూస్:**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేత్కర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఒక వింత ఘటన. విషయంలోకి వెళితే జవహర్ నగర్ లోని బి జె ఆర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న దంపతులు షాజహాన్, రెహనా దంపతుల కుమారులు, యాసిన్ 14 సంవత్సరాలు, మోసిన్ 12 సంవత్సరాలు. వీరు షామీర్పేట్ సమీపంలోని జగన్ గూడా లోని మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల హాస్టల్ లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. దసరా సెలవులు రావడంతో ఇంటికివచ్చారు. తిరిగి స్కూల్ ప్రారంభం కావడంతో గురుకుల్ హాస్టల్ కు వెళ్లాల్సి ఉంది. స్థానిక ప్రభుత్వ డాక్టర్ల చేత ఆరోగ్యంగా ఉన్నాము అని సర్టిఫికెట్ మీద సంతకం చేసుకుని రావాలని హాస్టల్ వారు తెలుపటంతో, పేరెంట్స్ తో కలిసి ఇద్దరు పిల్లలు అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. విధులు నిర్వహిస్తున్న డాక్టర్ హారతి ని కలిసి సంతకము పెట్టాలని కోరగా, ఆమె దానికి బదులుగా ఏ ఫోర్ సైజ్ పేపర్ బిండల్స్, మరియు బ్లూ పెన్ ప్యాకెట్లు. తెచ్చి ఇవ్వాలని హుకుం జారీ చేశారు. మావద్ద అంత స్థోమత లేదు మేము ఇచ్చుకోలేము అని చెప్పడంతో సంతకము పెట్టాల్సిన పేపర్ను వారి మోహన విసిరిపారేసి ఏమి చేసుకుంటారో చేసుకోండి నేను సంతకం పెట్టను అని కరాకండిగా తేల్చి చెప్పిన డాక్టర్ హారతి. విషయాన్ని మీడియా వారికి తెలపడంతో మీడియా వారు డాక్టర్ హారతి ని వెళ్లి అడగగా,,, అవును అడిగాను నేను అడిగినవి తెచ్చి ఇస్తేనే సంతకం పెడతాను లేకపోతే పెట్టను మీరెవ్వరు నన్ను అడగటానికి మీరు కూడా బయటికి వెళ్లిపోండి అంటూ మీడియా వారిపై కూడా దురుసుగా ప్రవర్తించిన డాక్టర్ హారతి. డాక్టర్లు అంటే దేవుళ్లతో సమానంగా పోల్చుతూ ఉంటారు. పేదలకు న్యాయంగా వైద్యం అందిస్తూ వారికి అండగా ఉండాల్సిన డాక్టర్లే ఇలా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇలాంటి డాక్టర్ల పై తగు చెర్యలు చేపట్టి పేద ప్రజలకు అండగా ఉండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కోటి 27 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 26,27,28 వార్డులల్లో టియుఎఫ్ఐడిసి నిధుల ప్యాకేజి నెం-2 ద్వారా 75.00 లక్షల రూపాయలతో శ్రీనిఖ హాస్పిటల్ నుండి సాయి టిఫిన్ సెంటర్ వరకు బిటి.రోడ్డు సి.సి.డ్రైనేజీ నిర్మాణం మరియు 29,31 వార్డుల్లో 52.00 లక్షల రూపాయల నిధులతో జెండా చౌరస్తా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు వయా పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్ బి.టి. రోడ్డు నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు ఈసందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పలు వార్డులల్లో 1 కోటి 27 లక్షల రూపాయల నిధులతో రోడ్లు డ్రైనేజీలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అలాగే దశల వారిగా పెద్దపల్లిలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పట్టణంలో 30 కోట్ల రూపాయల నిధులతోని అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పూర్తి చేసుకొని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని అలాగే పట్టణంలోని శంకర్ గంజ్ లోని ప్రజల సహకారంతో 60 ఫిట్ల వెడల్పుతో డ్రైనేజితో పాటు రోడ్డు నిర్మాణం చేపడుతాం అని తెలిపారు శంకర్ గంజ్ ప్రాంతం నిత్యం ప్రజలతోని రద్దిగా ఉండే ప్రాంతం అని పట్టణంలో విద్యుత్ సమస్యలు ఎక్కడ ఇబ్బందులు ఉన్న పరిష్కారం చేసి రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.సాయి టిఫిన్ సెంటర్ నుండి రాజీవ్ రహదారి వరకు పాడైపోయిన రోడ్డును నూతనంగా వెడెల్పుతో పాటు రాజీవ్ రహదారి వరకు రోడ్డు నిర్మాణం చెప్పట్టడం కోసం నేడు భూమి పూజ చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు త్రాగునీటి సమస్య దృష్టికి రావడం జరిగిందని దానికి అనుగుణంగా అమృత్ 2.%ా% పథకంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో 25 కోట్ల రూపాయలతోని వాటర్ సప్లయ్ పనులకు టెండర్లు పూర్తి కావడం జరిగింది కొన్ని పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు త్రాగు నీటి సరఫరా పైపు లైన్ లేదో అమృత్ పథకం ద్వారా పైపు లైన్ నిర్మాణం చేసి త్రాగు నీటి సమస్య లేకుండా చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత 2 నుండి 3 సార్లు పెద్దపల్లి పట్టణంలోని త్రాగు నీటి సమస్యపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో ఉన్న పాలకులు అప్పుడు ఉన్న ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమం తీసుకొని వచ్చి త్రాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేయడం జరిగిందని విమర్శించారు అమృత్ పథకంలో ఆర్డివో కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో 10 లక్షల లీటర్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసుకోవడం జరిగింది అని తెలిపారు పట్టణంలో త్రాగు నీటి సమస్య లేకుండా చందపల్లి ఆర్డీవో కార్యాలయంలో రంగంపల్లి లో 3 వాటర్ ట్యాంక్ నిర్మాణాలు చెప్పట్టడం జరుగుతుందని మార్చ్ వరకు త్రాగునిటీ సమస్య లేకుండా చేస్తానని తెలిపారు రోడ్లు డ్రైనేజిల నిర్మాణల విషయంలో నాణ్యతతో కూడిన నిర్మాణాలు చెప్పట్టాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో కృత నిశ్చయంతో ఉన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ‘సెబి చీఫ్‌కు వేతనం చెల్లించడం లేదు’..

## -కాంగ్రెస్ ఆరోపణలపై ఐసీఐసీఐ బ్యాంక్




దిల్లీ: సెబీ చీఫ్ మాధభి పురీ బచ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలపై ఐసీఐసీఐ బ్యాంక్ స్పందించింది.బ్యాంక్ నుంచి రిటైరయ్యాక ఆమెకు తాము ఎలాంటి వేతన చెల్లింపులూ చేయడం లేదని పేర్కొంది. ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లూ కేటాయించలేదని తెలిపింది. సెబీ చీఫ్‌గా ఉన్న మాధబి పురీ బచ్‌కు ఐసీఐసీఐ బ్యాంక్ రూ.16.8 కోట్ల మేర వేతనంగా చెల్లించిందంటూ కాంగ్రెస్ పార్టీ ఈ ఉదయం ఆరోపించిన నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఈ విధంగా స్పందించింది.“ఐసీఐసీఐ బ్యాంక్ గానీ, గ్రూప్ కంపెనీలు గానీ మాధబి పురీ బచ్‌కు రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి వేతనం చెల్లించడంలేదు. ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లను కేటాయించలేదు. పదవీ విరమణ ప్రయోజనాలు మినహా బ్యాంక్ నుంచి ఎలాంటి చెల్లింపులూ జరగడం లేదు. 2013 అక్టోబర్ 31న ఆమె బ్యాంక్ నుంచి పదవీ విరమణ పొందారు” అని ఐసీఐసీఐ బ్యాంక్ వివరణ ఇచ్చింది.బ్యాంక్‌లో పనిచేసిన కాలంలో ఐసీఐసీఐ గ్రూపు నుంచి పాలసీ నిబంధనలకు అనుగుణంగా వేతనం, పదవీ విరమణ ప్రయోజనాలు, బోనస్‌లు, ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లు మాధబి పొందారని ఐసీఐసీఐ పేర్కొంది. బ్యాంక్ స్టాక్ ఆప్షన్ల నిబంధనల ప్రకారం.. కేటాయింపు తేదీ నుంచి రాబోయే కొన్ని సంవత్సరాల వరకు ఇవి ఉంటాయని తెలిపింది. వీటిని రిటైర్డ్ ఉద్యోగులు సహా, ఇతర ఉద్యోగులు 10 ఏళ్ల వరకు ఎప్పుడైనా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఐసీఐసీఐ తెలిపింది.మాధబికి చేసిన తమ బ్యాంకు చేసిన చెల్లింపులు కేవలం ఆమె పదవీ విరమణ ప్రయోజనాలు మాత్రమేనని బ్యాంక్ తెలిపింది. ఇందులో కొన్ని స్టాక్ ఆప్షన్లు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని తెలిపింది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనల ప్రకారం.. స్టాక్ ఆప్షన్లను వినియోగించిన రోజు స్టాక్ ధర, కేటాయింపు ధర మధ్య వ్యత్యాసం పెర్క్విజిట్ ఆదాయంగా పరిగణిస్తారని ఐసీఐసీఐ తెలిపింది. అది ఉద్యోగుల ఫారం- 16లోని పార్ట్-బిలో ప్రతిబింబిస్తుందని తెలిపింది.

# బిజినెస్


## రూ.3,307 కోట్లతో కేనెస్ సెమీ కండక్టర్ ప్లాంటు




దిల్లీ: గుజరాత్‌లోని సనంద్‌లో కేనెస్ రూ.3,307 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలనుకున్న సెమీ కండక్టర్ ప్లాంట్ ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ ప్లాంట్‌లో రోజుకు 63 లక్షల చిప్‌లు తయారు చేసే సామర్థ్యం ఉంటుందని ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ‘సనంద్‌లో 46 ఎకరాల్లో కేనెస్ భారీ ప్లాంట్ ఏర్పాటుకు సోమవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక్కడ ఉత్పత్తి చేసే చిప్‌ల్లో అధిక భాగం కేనెస్ ఇండస్ట్రీస్‌కు వెళతాయి’ అని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ రంగానికి సంబంధించిన చిప్‌లను కూడా ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే సనంద్‌లో కంపెనీ భూసేకరణ చేసింది. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనుంది. వాహనాలు, గృహోపకరణాల్లో వినియోగించే చిప్‌లను కూడా ఈ ప్లాంట్‌లో తయారు చేయనున్నారు.టాటా ప్లాంట్‌కు భూ సేకరణ పూర్తి: తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్ప్ (పీఎస్ఎంసీ) భాగస్వామ్యంతో టాటా ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ ఫ్యాబ్‌ను ధోలేరాలో ఏర్పాటు చేస్తున్న సంగతి విదితమే. రూ.91,000 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ నిర్మాణం కోసం ఇప్పటికే భూసేకరణ పూర్తయిందని తెలిపారు. లాజిక్, మెమొరీ ఫౌండ్రీ విభాగాల్లో అనుభవం కలిగిన పీఎస్ఎంసీకి తైవాన్‌లో 6 సెమీకండక్టర్ ఫౌండ్రీస్ ఉన్నాయి.యువతకు ఉపాధి: ‘సెమీకండక్టర్లకు కేంద్రంగా మారేందుకు మన దేశం చేస్తున్న ప్రయత్నాలకు మరొక ప్రోత్సాహం లభించింది. సనంద్‌లో ఏర్పాటు చేయనున్న ఈ ప్లాంట్ అనేక రంగాలకు సేవలు అందించడమే కాకుండా, యువతకు ఉపాధి కల్పిస్తుంద’ని ప్రధాని నరేంద్ర మోదీ ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు.

## ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 25,259

అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి.ఉదయం 9:26 గంటల సమయంలో సెన్సెక్స్ 40.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 82,504 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 17.90 పాయింట్ల నష్టంతో 25,259 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.94 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. కొటక్ మహీంద్రా, గ్రాసిమ్, కోల్ ఇండియా, డాక్టర్ రెడ్డీల్యాబ్స్, టైటాన్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. సోమవారం విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.1,735 కోట్లు, దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.356 కోట్ల మేర కొనుగోళ్లు జరిపారు.ఆసియా పసిఫిక్ మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా కొనసాగుతున్నాయి. జపాన్ నిక్కీ 0.24శాతం, దక్షిణకొరియా కోస్పి 0.11శాతం లాభాల్లో ఉండగా.. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.11శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.12శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి.



# ఆరోగ్యం- మహాభాగ్యం

## అజీర్ పండ్లు ఎక్కువగా తింటున్నారా? అయితే చాలా ప్రమాదం..!



అంజీర్‌లో ఉండే ఆక్సిలేట్ శరీరంలో కాల్షియంను సంగ్రహించడం వల్ల కాల్షియం కొరత ఏర్పడే అవకాశం ఉంటుంది. అంజీర్ తినడం వల్ల శరీరంలో సల్ఫైట్ పెరుగుతుంది.దాంతో మైగ్రెయిన్ ఎటాక్ రావచ్చు. అయితే, ఇది అంజీర్ అతిగా తినడం వల్లే వస్తుందని చెబుతున్నారు. అంజీర్‌తో కలిగే ఈ దుష్పరిణామాలు వాటిని అతిగా తిన్నప్పుడే ఉంటాయి.ఏదైనా ఎలర్జీ సమస్యలతో బాధపడేవాళ్లు అంజీర్ తినకూడదు. అంజీర్ తినడం వల్ల వాటి గింజలు పేగులలో చిక్కుకుంటాయి. ఇవి లివర్‌ను దెబ్బతీసే ప్రమాదం కూడా లేకపోలేదు అంటున్నారు నిపుణులు. అంజీర్ అతిగా తినడం వల్ల పళ్లలో కీటాణువులు రావచ్చు. అందుకే మితంగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు.అంజీర్‌లో షుగర్ కంటెంట్ ఉంటుంది. అందుకే అతిగా తింటే మధుమేహం వ్యాధిగ్రస్థులకు మంచిది కాదు. ఐరన్ పుష్కలంగా ఉండే అంజీర్ తినడం వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి.అంజీర్ అతిగా తింటే, వాటిలో పీచు పదార్థం కారణంగా గ్యాస్, ఉబ్బరం ఏర్పడుతుంది. సర్జరీ తర్వాత అంజీర్ తింటే, స్టమక్ బ్లీడింగ్ రిస్క్ పెరుగుతుంది. అంజీర్‌లో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తింటే షుగర్ పేషెంట్ల ఆరోగ్యం దెబ్బతినవచ్చు.అలర్జీ సమస్యలు ఉన్నవారు అంజీర్ అస్సలు తినకూడదు. ఏదైనా సర్జరీ చేయించుకున్న వ్యక్తులు వీటిని తినే ముందు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా ఇదే రూల్ ఫాలో అవ్వాలి. డయాబెటిస్ రోగులు అంజీర్‌ను లిమిటెడ్‌గా తినాలి.

## గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా.. గుడ్లతో యూనిక్ రెసిపీస్..



కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానకి ఉపయోగపడుతుంటాయి.తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది.గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి, తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి.టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి. కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.

## గోరింట పండింది!



‘మందారంలా పూస్తే మంచి మొగుడొస్తాడు... గన్నేరులా పూస్తే కలవాడొస్తాడు...’ అంటూ అరచేతి మీద పండిన గోరింట రంగును పొగుడుతూ పాటలందు కుంటారు అమ్మాయిలందరూ.ఆ పాటలోని మాటల్లో నిజమెంతున్నా- అరచేతిలో పూసిన ఎర్రటి గోరింటాకు మాత్రం అతివల్ని అందంగా మెరిపిస్తుంది, ఆనందంతో మురిపిస్తుంది. పండుగైనా, వేడుకొచ్చినా, ఆషాఢమైనా... కచ్చితంగా అమ్మాయిల అరచేతుల్లో గోరింటాకు పండాల్సిందే. ఇంకా దాని విశేషాలెన్నో...

బోసి నవ్వుల బుజ్జాయి చిట్టి చేతిలోకి గోరింటాకు పెట్టి ఎర్ర జాబిలిని తెప్పిస్తే, పట్టుపావడాతో ముస్తాబైన అమ్మాయి అరచేతుల నిండా వంపులు తిరిగిన పూల తీగల మెహందీ డిజైన్ వేస్తే, కాబోయే పెళ్లికూతురు ముస్తాబులో సిందూరంలా పండిన పెళ్లి పల్లకీ హెన్నాను భాగం చేస్తే... చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. అంతగా అందంలో భాగమైంది కాబట్టే- పిల్లల నుంచి పెద్దల వరకూ గోరింటాకు మీద అంతలా మనసు పారేసుకుంటారు. ప్రతి అలంకరణలోనూ మెహందీనీ జతచేసుకుంటారు. ఈ ఇష్టాన్ని రెట్టింపు చేయడానికే సరికొత్త మెహందీలూ, హెన్నా పరికరాలూ, గోరింటాకు ఉత్పత్తులూ వచ్చేశాయి. ఇంత డిమాండు ఉన్న ఈ గోరింటాకు ఎక్కడి నుంచి ఎక్కువగా వస్తోందీ... ఇప్పుడే ఎందుకు పెట్టుకోవాలి... చూద్దాం రండి!హెయిర్ డైల్లోని రసాయనాలు- జుట్టుకీ, చర్మానికీ హాని చేస్తాయంటూ చాలామంది సహజ హెయిర్‌ప్యాకుల్ని వేసుకుంటారు. అందుకు గోరింటాకు పొడిని తయారుచేసుకుని ఇనుప పాత్రలో టీ లేదా కాఫీ డికాక్షన్ లాంటివి కలిపి ఆ ప్యాక్‌ని సిద్ధం చేసుకోవాలి. ఆ తతంగమేమీ లేకుండా కావాల్సినప్పుడు క్షణాల్లో హెన్నా ప్యాక్ వేసుకునేలా ‘హెన్నా పేస్ట్’ వచ్చింది. కావాలంటే ఉసిరి, మందార, మెంతి... ఇలా ఇతర పొడులతో కలిపి పెట్టుకోవడానికి హెన్నా పౌడరూ అందుబాటులో ఉంది. వీటితోపాటూ వేడినీళ్లు పోస్తే పేస్టులా తయారయ్యే ‘నేచురల్ హెన్నా హెయిర్ డై క్యూబ్స్’ కూడా ఉన్నాయి. అంతేకాదు, గోరింటాకులోని ఔషధగుణాలతో వెంట్రుకలు- మెరుపూ, మృదుత్వాన్నీ సంతరించుకుంటాయంటూ మార్కెట్లోకి రకరకాల ‘హెన్నా హెయిర్ ఆయిల్స్, షాంపూలూ, సబ్బులూ’ వచ్చాయి. సహజసిద్ధమైన ఈ గోరింటాకు ఉత్పత్తుల్లో మన అవసరాన్ని బట్టి ఎంచుకోవచ్చు. ఒకసారి అమ్మను అడిగి చూడండి... ఒకప్పుడు గోరింటాకు పెట్టుకోవడానికి ఎంత శ్రమ పడేవారో. ఆకు కోసుకు వచ్చి, రోట్లో రుబ్బి చేతులకు పెట్టేవారు. అలా పెట్టాక అది ఎర్రగా పండాలంటే కొన్ని గంటలు కదలకుండా కూర్చుని ఓపిగ్గా ఎదురు చూడక తప్పేది కాదు. అయితే కాలంతోపాటే గోరింటాకు మారుతూ వచ్చింది. క్షణాల్లో చేతుల మీద సరికొత్త డిజైన్లను తీసుకొచ్చే ‘కోన్’లా తయారైంది. అంతేనా ఆ డిజైన్లలోని వైవిధ్యాన్ని రంగుల్లో చూపించడానికి ‘కలర్ హెన్నా కోన్స్’లానూ వచ్చేసింది. ‘మెహందీ ఎప్పుడూ ఎర్రగానే పండాలా వేసిన డిజైన్లకు తగ్గట్టు ఆకులు పచ్చగా, పువ్వులు రంగుల్లో పండితే బాగుంటుంది కదా’ అని ఏ అమ్మాయి గట్టిగా కోరుకుందో కానీ- ఆకుపచ్చ, గులాబీ, నీలం... ఇలా రంగు రంగుల్లో ఈ కలర్ కోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇంకా అమ్మాయి అరచేతులకు అదనపు మెరుపులు తెచ్చే గోటి రంగుల్లోనూ ప్రత్యేక ఆకర్షణగా మెరిసిపోతూ గోరింటాకు- ‘నెయిల్ హెన్నా’లా మారింది. చేతిలో మెహందీ డిజైన్లు పెట్టుకున్నట్టే గోళ్లకూ ఈ నెయిల్ హెన్నాను అద్దితే చాలు. ఎరుపు, ముదురు ఎరుపు, మెరూన్ రంగుల్లో చేతి గోళ్లు ఆకట్టుకుంటాయి. రసాయనాలు లేకుండా గోరింటాకు రంగులో కనిపించడమే వీటి ప్రత్యేకత.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా కే. విద్యాసాగర్.



కరీంనగర్/శంకరపట్నం/అక్టోబర్ 15/అక్షరం న్యూస్..

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన కె. విద్య సాగర్ ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల గొంతుకగా ఉద్యమిస్తున్నాం అని అదేవిధంగా తన పై నమ్మకం ఉంచి ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను అని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమకారుల గొంతుకగా పనిచేస్తానని తెలపడం జరిగింది. నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం చైర్మన్ శ్రీనివాస్ ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి పార్లమెంట్ కన్వీనర్ మోతే ఎల్లారెడ్డి కి నియోజకవర్గం కన్వీనర్ ఎడ్ల జోగి రెడ్డి మండల,జిల్లా బాధ్యులకు ఉద్యమకారులకు తన తరపున పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## సెల్ ఫోన్ కు బానిస అవుతున్న యువత?.



శంకరపట్నం/కరీంనగర్/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్..

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలలో నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సెల్ ఫోన్ వల యంలో చిక్కుకుపోయారు. డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి,కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడి పడిపోయింది.. ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచు కుంది. యువతీ,యువకులు,విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తు న్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు. మానవ సంబంధాలు తక్కువై కేవలం హాయ్.. బాయ్ పలకరింపులతోనే సరిపెడుతున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటి చూపు మందగించ డమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనా త్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, 8 ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం బెటర్ అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు..

## పశు సంపదనను కాపాడేందుకే టీకాలు



మండల పశువైద్యాధికారి డాక్టర్ మాధవరావు.

శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 15/అక్షరం న్యూస్...

శంకరపట్నం మండలం మొలంగూర్ లో మంగళవారం పశు వైద్యశాలలో గాలికుంటు నివారణకు ఉచిత టీకాల శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మాధవరావు ఏర్పాటు చేశారు. 139 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమీర్ ఖాన్ గోపాలమిత్ర మొండయ్య పాలకేంద్రం ప్రతినిధులు భాస్కర్ రెడ్డి,నేరెళ్ల సంతోష్,ప్రవీణ్ రెడ్డి,బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ తో మెరుగైన సేవలు.




-పిహెచ్సి డాక్టర్ శ్రావణ్.

శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 15/అక్షరం న్యూస్...

శంకరపట్నం పీహెచ్‌సీ లో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా సంరక్షణే లక్ష్యంగా ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ తెలిపారు. మండల పరిధిలోని మహిళలకు ఎం.ఎల్.హెచ్.పి. డాక్టర్లు సన,శ్రావణి,శ్వేత, మనుచిత్ర ల ఆధ్వర్యంలో 53 మంది మహిళలకు ఆరోగ్య మహిళా పరీక్షలు నిర్వహించారు. 34 మంది మహిళలకు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు మధుమేహం,రక్తపోటు,రక్తహీనత,థైరాయిడ్ పరీక్ష,సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం, అయోడిన్ సమస్య, ఫోలిక్‌యాసిడ్,ఐరన్‌లోపంతో పాటు విటమిన్ బీ12,విటమిన్ డీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 19 మంది మహిళల రక్త నమూనాలను జిల్లా ప్రభుత్వ టీ డయాగ్నొస్టిక్ కేంద్రానికి పంపించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ తెలిపారు.

## రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహనా



చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 15 (అక్షరం న్యూస్ )

మంగళవారం రోజున చొప్పదండి మండలములో రైతు నేస్తం కార్యక్రమము ద్వారా మండలం లో రైతు లకు శనగ పంట , ఇతర పంటల చీడపీడల పై మరియు డ్రోన్ వాడకం ,వాటి యొక్క ఉపయోగం పై శాస్త్రవేత్తల చే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ప్రియాదర్శిని ,వ్యవసాయ అధికారి,విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కీ సన్మానం



సన్మానం చేసిన చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామ మున్నూరు కాపు సంఘము నాయకులు

చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 15 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా నూతన గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైనటువంటి సత్తు మల్లేశం ని కొలిమికుంట కీ చెందిన వారి కుల బంధువులు ఘనంగా సన్మానించారు. వారిలో మల్యాల మహేందర్, సత్తు తిరుపతి,సత్తు నర్సయ్య,ఆకుల సురేష్, తోటరాజన్న సత్తు పర్శరామ్ తదితరులు వున్నారు.

## చొప్పదండి పీఏసీఎస్ ని సందర్శించిన పశ్చిమ బెంగాల్, యూపీ, ఏపీ డీసీసీబీ బృందాలు



చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 15 (అక్షరం న్యూస్ )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిని పశ్చిమ బెంగాల్,ఉత్తర్ ప్రదేశ్,ఆంధ్ర ప్రదేశ్ డిసిసిబి బ్యాంకు బృందాలు సందర్శించారు .ముఖ్య అతిధులుగా రజనీ పాండే, ప్రశాంత్ దుబే,బర్డ్ లక్నో డీజీఎమ్/ ఎఫ్ఎమ్ లు క్షేత్ర సందర్శన నిమిత్తం మన సంఘానికి పై రాష్ట్రాల డిసిసిబి బ్యాంకు సిబ్బందిని తీసుకు వచ్చినారు .వీరికి పీఏసీఎస్ డెవలప్మెంట్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ సంఘం అభివృద్ధి గురించి,సంఘం పొందిన అవార్డులు ఎన్సీడీసీ,నాఫ్కాబ్ రైతులకు ఇస్తున్న రుణాలు,ఎరువులు పురుగు మందులు గోదాముల గురించి చక్కగా వివరించారు .

సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి వారందరికీ స్వాగతం పలికి సంఘం ద్వారా రైతులకు చేస్తున్న పలు సేవలు గురించి వివరించారు .

కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు మాకు ఆర్థికంగా సహాయం చేసి రైతులకు సకాలంలో పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందే విధంగా తోడ్పడుతుందన్నారు. ఇఫ్కో కంపెనీ రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తున్నారని తద్వారా రైతులకు సకాలంలో ఎరువుల కొరత లేకుండా గోదాముల్లో నిలువ చేస్తున్నామని తెలిపారు. ఇఫ్కో కంపెనీ సంఘానికి ఉచితంగా డ్రోన్ అందించిందని తద్వారా రైతులు వారి పంట పొలాలకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నారని కూలీల కొరతను అధిగమిస్తున్నారని తెలిపారు. పంట రుణం పొందిన ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద అదనంగా ఒక ఎకరాకు 20వేల రూపాయల చొప్పున రుణ సదుపాయం అందిస్తున్నామని సొసైటీ సభ్యుడు చనిపోతే 15000 దహన సంస్కారాల నిమిత్తం అందజేస్తున్నామని, సొసైటీ సిబ్బందికి, రైతులకు ఇన్సూరెన్స్ సొసైటీ తరపున చేయించామని తెలిపారు. సంఘ సెక్రటరీ కళ్లెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సొసైటీ పాలకవర్గం సహకారంతో, సొసైటీ సిబ్బంది అంకితభావంతో పని చేయడం ద్వారానే సంఘానికి దేశవ్యాప్త గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు.సంఘంలో జరుగుతున్న లావాదేవీల గురించి వివరించారు. సంఘం మరింత బలోపేతం కావడానికి వారు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో నాబార్డ్ డీడీమ్ జయప్రకాష్, కేడీసీసీబీ డీజీఎమ్ బ్రహ్మానంద రావు,సంఘం డైరెక్టర్లు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా సింగరేణి ఉద్యోగుల సమస్యల పై జి.ఎం తో చర్చించిన జనక్ ప్రసాద్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 15 అక్టోబర్ /అక్షరం న్యూస్:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు ఐ.ఎన్.టి.యు.సి నాయకులు. కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల పలు సమస్యల గురించి వివరించిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. జిఎం కార్యాలయం ఫిట్ కార్యదర్శి సాగర్ బృందం జనక్ ప్రసాద్ కు స్వాగతం పలికారు. అనంతరం జి.ఎం కార్యాలయం ప్రాంగణంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. వీకే సెవెన్ ఓపెన్ కాస్ట్ అనుమతులు విషయం లో సత్తుపల్లి ఉద్యోగుల పలు సమస్యలపై చర్చించారు పి.వి.ఎన్ కాలనీ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కాలనీలో కమ్యూనిటీ హాల్ , ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్ , హాస్పిటల్ ఫెసిలిటీస్‌ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని చర్చించారు. జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి , జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ వికాస్ యాదవ్ , ఆల్బర్ట్ , నాగభూషణం , సీతారామరాజు , గౌస్ , రాజేశ్వరరావు జి.ఎం కార్యాలయం ఫిట్ కార్యదర్శి సాగర్ , లక్ష్మణ్ రాజు , సత్యనారాయణ , బోలె , అరవింద్ , కుమార్, ప్రసాద్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలో మరో డయాలసిస్ కేంద్రం...

**పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే కూనంనేని.**

**డయాలసిస్ రోగులకు తీరనున్న కష్టాలు .**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /15 అక్టోబర్ /అక్షరం న్యూస్ : కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రితోపాటు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సిద్ధమైంది. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న పది మిషన్లు అందుబాటులో ఉండగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతోపాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. రోగుల ఇబ్బందులకు గురిఅవుతుండటంతో ఛలించిన స్థానిక కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంపై బత్తిడి తెచ్చి పాల్వంచకు డియాలసిస్ కేంద్రాన్ని సాధించిపెట్టారు. రూ. 40లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని బుధవారం కూనంనేని ప్రారంభించనున్నారు. నియోజకవర్గంలో రెండు డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి రావడంతో రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /15 అక్టోబర్/ అక్షరం న్యూస్/కొత్తగూడెం మున్సిపాలిటీ 18వార్డు మేదరబస్తి, పాతకొత్తగూడెం లలో దసరా నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న అమ్మవారిని నిర్వాహకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు నాగా సీతారాములుని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుర్గరాశి సమ్మయ్య,బాలప్రసాద్, మాధవ్, స్థానిక ప్రముఖులు పురుషోత్తం, సాయిబాబా, యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్, వాణి రెడ్డి, దూడల బుచ్చయ్య, కమిటీ నిర్వాహకులు , స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 అక్టోబర్ /అక్షరం న్యూస్: బూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం , ఎన్నికల హామీల అమలుకు కృషి...



ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.

ఖమ్మం జిల్లా / సత్తుపల్లి /15 అక్టోబర్ /అక్షరం న్యూస్ : సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.ఐ.ఎన్.టి.యు.సి హామీలను రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో తప్పకుండా నెరవేరుస్తాం , త్వరలోనే ఉద్యోగులకు పేర్బ మీద ఐ.టి మాఫీ మరియు సొంత ఇంటి పదకం పై ప్రభుత్వ పెద్దలలో మాట్లాడి సహకారం చేస్తాం అని తెలియజేశారు. 135 ఏళ్ల సింగరేణి చరిత్ర లో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రజా పాలన లో ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఐ.టి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు గార్ల కృషి ఫలితంగా మొట్ట మొదటి సారి సింగరేణి లాభాల్లో ఒప్పంద ( కాంట్రాక్ట్ ) కార్మికుల కు 5000 రూపాయలు ఇవ్వాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది అని హర్షం వ్యక్తం చేశారు . సింగరేణి లో కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని , ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాం అని అన్నారు . నూతన బొగ్గు గనుల ప్రారంభం , ఉద్యోగ కల్పన , అనుబంధ సంస్థల ప్రారంభానికి ఐ.ఎన్.టి.యు.సి ఎల్లపుడూ కృషి చేస్తుందని , రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో ఉన్న కోటి ఇరవై లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు కోసం ఐ.ఎల్.ఓ తో పలు మార్లు సమావేశం నిర్వహించామని త్వరలోనే శాస్త్రీయ పరంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలను పెంచుతామని అన్నారు. అనంతరం జె.వి.ఆర్.ఓ.సి ఉద్యోగులు , యూనియన్ నాయకులు , కాంట్రాక్ట్ కార్మికులు , సెక్యూరిటీ ఉద్యోగులు ఆత్మీయంగా వారిని మర్యాద పూర్వకంగా సన్మానించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలేం రాజు గారిని కలిసి పలు విషయాలపై చర్చించారు . ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , రీజినల సెక్రెటరీ ఆల్బర్ట్ , క్యాంపెయిన్ ఇంఛార్జి వికాస్ కుమార్ , కాలం నాగభూషణం,కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబరం , రావి నాగేశ్వరరావు , యూనియన్ నాయకులు చెన్నకేశవరావు ,బట్టి విక్రమార్క , తీగల క్రాంతికుమార్ , ఎస్కే గౌస్, సీతారామరాజు,నాగ ప్రకాష్ , బాలాజీ , నాగేశ్వరరావు , కాసర్ల సమ్మయ్య , ప్రసన్న , , కోటి , పొట్టి , కిరణ్ , రషీద్ , లింగమూర్తి , సక్రు , కుమార్ , రఫీ , అంబ్రోస్ , అశోక్ , గాలి వెంకటేశ్వర్లు , చంద్రశేఖర్ , తిరుమల్ రావు , మున్వర్ ఖాన్ , చాంద్ , రాము , మురళి , షడ్రక్ బాబు, కట్ట కృష్ణ , కిషన్ రావు , సుదర్శన్ , ఐవీ రెడ్డి , రాజు , రమేష్ , బాలకృష్ణ , మోహిన్ , రవిబాబు , మిక్కిలి వెంకటేశ్వర్లు , రవిశంకర్ , కిషన్ రావు , రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# త్వరలో పినపాక నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన



పినపాక నియోజకవర్గం లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన.

వందశాతం అర్హులకు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు.

నెలాఖరులోగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4500 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

ప్రతి అధికారి వారంలో రెండు రోజులుగ్రామస్థాయిలో పర్యటించాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పినపాక/ 15 అక్టోబర్/ అక్షరం న్యూస్ :రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం జిల్లాలోని పినపాక నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించి బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు గ్రామంలో 12 లక్షల ఐటిసి నిధులతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని మరియు 20 లక్షల ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. అనంతరం మణుగూరు లో గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో కోటి 80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 15 అదనపు గదులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు పివి కాలనీలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా అధికారులసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు అయినటువంటి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు సీసీ రోడ్లు మరమ్మతుల పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు. మంజూరు అయిన పనులు వెంటనే త్వరిత గతిన పూర్తి చెయ్యాలి. మంజూరు కానీ పనులకోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసి ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3500 నుంచి 4500 వరకు పేదల్లో బహు పేదలకు అందించడం జరుగుతుందనిఅన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కమిటీలలో ఏడుగురు సభ్యులు కమిటీ మెంబర్లుగా వ్యవహరిస్తారని అన్నారు.లబ్ధిదారుల జాబితాను అతి త్వరలో యుద్ధ ప్రాతిపదికపైన విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నీ ఈ ప్రభుత్వంకు అధికారులు ఒక కన్నైతే ప్రజా ప్రతినిధులు రెండవ కన్నని, మీ బాధ్యత మన బాధ్యత మన అందరి బాధ్యత పేదవాడినీ కూడా ఈ సమాజంలో గర్వంగా, సమానంగా బ్రతికేలా మనందరం కలిసి పని చేస్తేనే అది నెరవేర్చగలమని అన్నారు.అర్హులైన రైతు లందరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాము.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో రెండు విడుతలలో సుమారు 13,500 కోట్లు మాత్రమేరుణమాఫీ చేసిందని, కానీ ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 26 రోజుల్లోనే సుమారు 18 వేల కోట్లు రుణమాఫీ ఇప్పటివరకు చేసామన్నారు.ఇంకా సుమారు 13,000 కోట్ల రైతు రుణమాఫీ చేయాలని మేము మా సహచర మంత్రులు ఎన్నో వేదికలపైన చెప్పాము.అధికారులుమీ ప్రాంతంలో ఉండే గ్రామాలకు వెళ్ళినప్పుడు అర్హులైన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ ఇంకా కొద్ది కాలంలోనే 13 వేల కోట్ల రుణమాఫీ తప్పకుండా జరుగుతుందని ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం మని తెలియజేయాలన్నారు.వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఇంటికి ఈ ప్రభుత్వం 16,500చొప్పున పరిహారంగా ఇచ్చింది. అదేవిధంగా వరదలు వల్ల పంట నష్టం జరిగిన దానికి ఎకరానికి10000 చొప్పున నష్టపరిహారం చెల్లించిందన్నారు. ఇంకా ఎవరికైతే నష్టపరిహారంవారి వివరాలను అధికారులు సేకరించాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రతి అధికారి వారంలో రెండు రోజులు విధిగా గ్రామాల్లో పర్యటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డైలాసిస్ యూనిట్లను పెంచాలని, డయాలసిస్ రోగులు నియోజకవర్గం లోనే సేవలు అందించాలని . నియోజకవర్గం దాటి డయాలసిస్ సేవలకోసం ఏ ఒక్కరు వేరే చోటకి వెళ్ళకూడదు అని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు . పినపాక నియోజకవర్గం లో రాబోయే రోజుల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేస్తామన్నారు. పినపాక నియోజకవర్గం లో అసంపూర్తిగా మరియు మరమ్మతులకు గురైనటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను, పులుసు బొంత ప్రాజెక్టును కూడా ఈ ప్రభుత్వం త్వరత గతినపూర్తి చేసి సుమారు 14 వందల ఎకరాల గిరిజనుల సాగు భూమికి నీరు అందిస్తామని అన్నారు.ప్రభుత్వాధికారులందరూ కచ్చితంగా పనిచేయాలని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు అందజేసే విధంగా కృషి చేయాలని మంత్రి అన్నారు

అనంతరం గుండాల మండలం కాంచనపల్లి బాలికల క్రీడా పాఠశాలకు మరియు కిన్నరసాని బాలుర క్రీడా పాఠశాల కు 10 లక్షల విలువగల నాలుగు అర్చరీ కిట్ లను పంపిణి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ రాహుల్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు జిల్లా లోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు...



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రంగబంజర్ గ్రామంలో

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలను యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా తొమ్మిది రోజులు రకరకాల పూలతో బతుకమ్మను కొలుచుకుంటూ కలిసికట్టుగా ఒక చోట అందరూ ఒకే చోట చేరి ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆటపాటలుతో నిర్వహించమని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా పాటల పాడుతూ కోలాటంతో మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై అలుపెరుగని వ్యక్తి ఏ ఈ రాయమలు



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 15(అక్షరం న్యూస్) సమస్య ఎక్కడ ఉన్న అన్ని తానై సమస్య పరిష్కరించే వ్యక్తి విద్యుత్ ఏఈ రాజమల్లు ఓదెల మండలంలోని విద్యుత్ సంస్థలు అలుపెరుగని సేవలు అందించి ప్రజల మన్నలను పొందిన విద్యుత్ ఏ ఈ రాజమల్లు గత ఐదు సంవత్సరాలుగా మండలానికి ప్రజలకు రైతులకు విద్యుత్ రంగంలో అనేక సేవలు అందించి తనదైన శైలిని నిరూపించుకున్న ఏఈ రాజమల్లు బదిలీపై వెళ్లడం చాలా విచారకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన రాజమల్లును జీలకుంట గ్రామానికి చెందిన రూపురెడ్డి ఆదిరెడ్డి రైతులు తిరుపతిరెడ్డి కొమురయ్య రవీందర్ రెడ్డి తోపాటు రాజమల్లు ను ఘనంగా శాలువులతో సన్మానించారు ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ రాజమల్లు మాట్లాడుతూ ఓదెల మండల ప్రజల రైతులు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు అదేవిధంగా నాకు సహకరించి ఎన్నో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అదేవిధంగా మండల ప్రజల ఆత్మ అభిమానాన్ని ఎన్నటికీ మర్చిపోనని కొనియాడారు

## దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి..

దళితబందు యూనిట్ ల స్థితిగతులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

లబ్ధిదారులు దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంజూరైన దళితబంధు యూనిట్ల స్థితిగతులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి చింతకాని మండలంలో స్యాచురేషన్ పద్ధతిలో 3 వేలకు పైగా దళిత బంధు యూనిట్ లు మంజూరు చేసుకుని గ్రౌండ్ చేశామని అన్నారు. 800 పైగా దళిత బంధు యూనిట్ లకు రెండో విడత యూనిట్ల గ్రౌండింగ్ త్వరలో చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండవ విడతలో మంజూరు చేసిన దళిత బంధు యూనిట్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన చేయాలని, దీనికి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు.

మొదటి విడతలో మంజూరు చేసిన దళిత బంధు యూనిట్లలో పశుసంవర్ధక శాఖకు సంబంధించి 492, వ్యవసాయ యంత్రాంగం కు సంబంధించి 223, వాహనాలు 430, ఇతర 242 యూనిట్ లు డైవర్ట్ కావడం జరిగిందని, ఇవి ఎక్కడికి డైవర్ట్ అయ్యాయో గమనించాలని, దీనికి గల కారణాలను తెలుసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధి కారి వెంకటరమణ, చింతకాని ఎంపిడిఓ రామయ్య, అధికారులు, పాల్గొన్నారు.

# వందశాతం అర్హులకు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు..

నెలాఖరులోగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4500 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

ప్రతి అధికారి వారంలో రెండు రోజులుగ్రామస్థాయిలో పర్యటించాలి..

త్వరలో పినపాక నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

పినపాక : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పినపాక నియోజకవర్గం లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు గ్రామంలో 12 లక్షల ఐటిసి నిధులతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని మరియు 20 లక్షల ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. అనంతరం మణుగూరు లో గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో కోటి 80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 15 అదనపు గదులకు శంకుస్థాపన చేశారు.

మణుగూరు పివి కాలనీలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా అధికారులసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు అయినటువంటి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు సీసీ రోడ్లు మరమ్మతుల పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు. మంజూరు అయిన పనులు వెంటనే త్వరిత గతిన పూర్తి చెయ్యాలి. మంజూరు కానీ పనులకోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసి ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3500 నుంచి 4500 వరకు పేదల్లో బహు పేదలకు అందించడం జరుగుతుందనిఅన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కమిటీలలో ఏడుగురు సభ్యులు కమిటీ మెంబర్లుగా వ్యవహరిస్తారని అన్నారు.లబ్ధిదారుల జాబితాను అతి త్వరలో యుద్ధ ప్రాతిపదికపైన విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నీ ఈ ప్రభుత్వంకు అధికారులు ఒక కన్నైతే ప్రజా ప్రతినిధులు రెండవ కన్నని, మీ బాధ్యత మన బాధ్యత మన అందరి బాధ్యత పేదవాడినీ కూడా ఈ సమాజంలో గర్వంగా, సమానంగా బ్రతికేలా మనందరం కలిసి పని చేస్తేనే అది నెరవేర్చగలమని అన్నారు.అర్హులైన రైతు లందరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాము.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో రెండు విడుతలలో సుమారు 13,500 కోట్లు మాత్రమేరుణమాఫీ చేసిందని, కానీ ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 26 రోజుల్లోనే సుమారు 18 వేల కోట్లు రుణమాఫీ ఇప్పటివరకు చేసామన్నారు.ఇంకా సుమారు 13,000 కోట్ల రైతు రుణమాఫీ చేయాలని మేము మా సహచర మంత్రులు ఎన్నో వేదికలపైన చెప్పాము.అధికారులుమీ ప్రాంతంలో ఉండే గ్రామాలకు వెళ్ళినప్పుడు అర్హులైన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ ఇంకా కొద్ది కాలంలోనే 13 వేల కోట్ల రుణమాఫీ తప్పకుండా జరుగుతుందని ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం మని తెలియజేయాలన్నారు.వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఇంటికి ఈ ప్రభుత్వం 16,500చొప్పున పరిహారంగా ఇచ్చింది. అదేవిధంగా వరదలు వల్ల పంట నష్టం జరిగిన దానికి ఎకరానికి10000 చొప్పున నష్టపరిహారం చెల్లించిందన్నారు. ఇంకా ఎవరికైతే నష్టపరిహారంవారి వివరాలను అధికారులు సేకరించాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రతి అధికారి వారంలో రెండు రోజులు విధిగా గ్రామాల్లో పర్యటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డైలాసిస్ యూనిట్లను పెంచాలని, డయాలసిస్ రోగులు నియోజకవర్గం లోనే సేవలు అందించాలని . నియోజకవర్గం దాటి డయాలసిస్ సేవలకోసం ఏ ఒక్కరు వేరే చోటకి వెళ్ళకూడదు అని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు . పినపాక నియోజకవర్గం లో రాబోయే రోజుల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేస్తామన్నారు. పినపాక నియోజకవర్గం లో అసంపూర్తిగా మరియు మరమ్మతులకు గురైనటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను, పులుసు బొంత ప్రాజెక్టును కూడా ఈ ప్రభుత్వం త్వరత గతినపూర్తి చేసి సుమారు 14 వందల ఎకరాల గిరిజనుల సాగు భూమికి నీరు అందిస్తామని అన్నారు.ప్రభుత్వాధికారులందరూ కచ్చితంగా పనిచేయాలని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు అందజేసే విధంగా కృషి చేయాలని మంత్రి అన్నారు

అనంతరం గుండాల మండలం కాంచనపల్లి బాలికల క్రీడా పాఠశాలకు మరియు కిన్నరసాని బాలుర క్రీడా పాఠశాల కు 10 లక్షల విలువగల నాలుగు అర్చరీ కిట్ లను పంపిణి చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ పిఓ రాహుల్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు జిల్లా లోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



– బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 15/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ తరఫున మణికొండ పురపాలక సంఘ పరిధిలోని నెక్నాంపూర్, నెమలీనగర్, పుప్పాలగూడ, వెంకటేశ్వర కాలనీ, బాపు హిల్స్ కాలనీ, పంచవటి కాలనీలలో అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్ల పరిస్థితి, వీధి దీపాల గురించి పలుమార్లు స్థానిక మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని అన్నారు. సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ మేరకు మాసాబ్ ట్యాంక్ లోని కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విపి గౌతమ్ ను కలసి రోడ్ల దుస్థితి, నాసిరకం పనులు, మెయింటినెన్స్ పనుల గురించి వివరించారు. వీధి దీపాలు మూడు, నాలుగు రోజులకే పాడై పోయే పరిస్థితి ఉందని వివరించారు. రోడ్లు గుంతలమయం, వీధి దీపాలు లేని కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. నాసిరకం ఇంజనీరింగ్ పనులు, విద్యుత్ దీపాల పనితీరుపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్ రెడ్డి, సంగం శ్రీకాంత్, కందాడ ప్రవీణ్ కుమార్, యాలాల కిరణ్, షేక్ అస్ఫాక్ అలీ, షేక్ ఆరిఫ్, బిన్నీ, కీర్తి లతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి...



కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించి, పాఠశాలలు సందర్శిం చాలి...

మెస్ చార్జీల పెంపుపై త్వరితగతిన కసరత్తు పూర్తి చేయండి..

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

మంగళవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని కోరారు. విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం.. అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ (%టీఎల్ఎం% ) వినియోగం పెంచండి, కంప్యూటర్లు, సైన్స్ ఇతర ల్యాబ్ల వినియోగాన్ని విస్తృతం చేయాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల సెక్రటరీలు క్షేత్రస్థాయిలో ఉండాలి, ప్రతిరోజు ఒక పాఠశాలను పరిశీలించాలి, వెళ్ళామా, వచ్చామా అన్న పద్ధతిలో కాకుండా సగం పూట అక్కడే ఉండి అన్ని రకాల విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు, ఏ ఏ అంశాలను గమనించారు, ఏ చర్యలు చేపట్టారు నివేదిక ఇవ్వాలని అన్నారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి భరోసా ఏర్పడుతుంది అన్నారు.

ప్రధానంగా అద్దె భవనాల్లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దె భవనాల యజమానులతో మాట్లాడి ఒప్పందం మేరకు విద్యాసంస్థ భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా నేను వెంటనే చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. అద్దె భవనాల కిరాయి బిల్లుల పెండింగ్లపై సమీక్షించి.. నిధుల విడుదలకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం అందించాం, వారు విజిట్ చేసిన సమయంలో స్థానికంగా ఉన్న సమస్యలపై నేరుగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శిలనే ప్రశ్నిస్తారన్న విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని తెలిపారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లోని విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఓ నిర్ణయం తీసుకున్నాం. ఈ క్రమంలో సంబంధిత అధికారులు సమావేశమై అన్ని రకాల అంశాలను పరిశీలించి మెస్ ఛార్జీల పెంపుపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్స్, ట్యూటర్ల చార్జీల పెంపు పైన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, రెసిడెన్షియల్ పాఠశాలల సెక్రటరీలు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే అతని ధ్యేయం..




పార్టీ నిర్ణయమే అతనికి షిరోధార్యం...

లాఠీ దెబ్బలు, గాయా లను సైతం లెక్కచేయలేదు..

అందరూ మెచ్చిన నాయకుడు

నరాల నరేష్ మోహన్ నాయుడు

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

నరాలు తెగే కాంగ్రెస్ పోరాటం%ఔ%.బీసీ మున్నూరుకాపు బిడ్డగా ఖమ్మం నగరంలో పరిచయం అవసరంలేని పేరు నరాల నరేష్ మోహన్ నాయుడు .

దశాబ్ద కాలం గా కాంగ్రెస్ పార్టీ లో సామాన్య కార్యకర్త నుండి 5సంవత్సరాలు ఓ బి.సి.సెల్ సిటీ చైర్మన్ గా నగరం లో పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ ఎన్నో కార్యక్రమాలను తన తహతకు మించి లాఠీ దెబ్బలను , గాయాలను లెక్కచేయకుండా,ధైర్యంగా నిలబడ్డ యువతరం కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఇతనొకడు.

పార్టీ నిర్ణయమే శిరోధార్యం%ఔ.

%గత మున్సిపల్ ఎన్నికలలో టికెట్ కేటాయించే విషయంలో కొందరు నాయకులు అతనిని

వెనకకు లాగినా నూతనోత్సాహంతో నిబద్ధతగా కాంగ్రెస్ పార్టీలో కార్మికనాయకుడిగా తనని తాను మలుచుకున్న తీరు పార్టీ క్యాడర్లో చర్చగా మారింది,అసెంబ్లీ ఎలక్షన్లో తుమ్మల నాగేశ్వరరావు గెలుపుకై కాంగ్రెస్ పార్టీ ని గద్దెనెక్కించాలనే అతనికోరిక కష్టం ముందు ప్రతిపక్షాలు ఓడిపోక తప్పలేదు.విజయం తుమ్మలని వరించాలని అతను ఇచ్చిన హారతికి అమ్మవారు కూడా కరుణించింది.ఇక కరుణించడం కాంగ్రెస్ అధిష్టానం వంతు.

కష్టపడే యువకార్యకర్తలకు కాంగ్రెస్ అధిష్టానం ఏ దారి చూపిస్తుందో వేచిచూడాల్సిందే.

# నమస్కారం, బాగున్నారా.. నేను మీ జిల్లా కలెక్టర్... ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా..



వ్యాపార పెట్టుబడి కోసం బ్యాంకు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తాం..

సమస్యలు ఉంటే నేరుగా తనను కలెక్టరేట్ లో వచ్చి కలవాలి..

నగరంలోనీ ఫుట్ వేర్ షాప్, ఆటో స్టాండ్ వద్ద ఆగి వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్...

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

నమస్కారం, బాగున్నారా, నేను మీ జిల్లా కలెక్టర్ ని, ఎలా నడుస్తున్నది వ్యాపారం, ఇక్కడి నుండి ఎక్కడి వరకు ఆటో నడుపుతారంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆటో డ్రైవర్ లు, ఫుట్ వేర్ యజమాని వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు.

ఖమ్మం బస్ స్టాండ్ కు ఆనుకొని షాదీఖాన వెళ్ళే రోడ్డులో ఉన్న ఫుట్ వేర్ షాప్ లోకి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా వెళ్లి వ్యాపారం ఎలా నడుస్తున్నది, రోజువారీ సంపాదన, కుటుంబ పోషణ, పిల్లల చదువు నేపథ్యం మొదలగు వివరాలను షాప్ యజమాని సయ్యద్ బిలాల్ పాషా తో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యాపార నిమిత్తం చెప్పుల స్టాక్ ఎక్కడి నుండి తెస్తారు, దానికి పెట్టుబడి ఎలా వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారాలు చేసే వారి కోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా, అలాగే ముద్ర పథకం ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడి కోసం రుణాలు పొందవచ్చని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తర్వాత బస్టాండ్ సిగ్నల్ ప్రాంతం మూల మీద ఆగి ఉన్న ఆటో స్టాండ్ వద్దకు వెళ్లి ఆటో డ్రైవర్ లతో మాట్లాడారు. ఆటో డ్రైవర్ లు రోజుకు ఎంత సంపాదిస్తున్నారు, కుటుంబ పోషణకు సరిపోతున్నాయా, ఆటో సొంతందా , కిరాయికి తెచ్చుకున్నారా వంటి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గా మీరే మా వద్దకే వచ్చి మాకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం చాలా సంతోషంగా ఉందనిలి ఆటో డ్రైవర్ లు తెలిపి, ఖమ్మం నగరంలో 3 వేల వరకు ఆటోలు ఉంటాయని, ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆటో అడ్డాలు పెంచాలని , వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ను కోరారు.

ఖమ్మం జిల్లాలో పని చేసే మున్సిపల్ కార్మికులు, పంచాయతీ వర్కర్లకు ఇటీవల ఇన్సూరెన్స్ కల్పించామని, ఆటో డ్రైవర్ లు ప్రతి సంవత్సరం ఆర్.టి.ఓ. దగ్గర రెన్యువల్ చేసే సమయంలో కొంత మొత్తం చెల్లించడానికి ముందుకు వస్తే, ఆటో డ్రైవర్లకు కూడా ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని, దీనిపై త్వరలో జిల్లా స్థాయి ఆటోల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆటో అడ్డాల దగ్గర త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో చదువు తున్నారని తెలుపగా, గురుకులాలలో, ప్రభుత్వ బడులలో పిల్లలు ఎలా చదువుతున్నారు, టీచర్లు జవాబుదారీ తనంతో ఉన్నారా, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు హాజరవుతున్నారా వంటి వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు రెగ్యులర్ గా హాజరు కావాలని, ప్రభుత్వ బడులలో ఏదైనా లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటిని సవరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లల చదువులపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది, ఆటో డ్రైవర్లు వెళ్లినప్పుడు అవసరమైన మందులు ఇచ్చారా వంటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ లకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను కలెక్టరేట్ కు వచ్చి కలవాలని, సమస్యల పరిష్కారానికి వీలైనంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# నీలి విప్లవం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెంపు..

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,

చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

వచ్చే వేసవి కాలంలో చెరువుల సర్వే చేసి ట్రెంచ్ కొట్టించాలి..ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి..బల్లెపల్లి రాయనిచెరువులో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మల..

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

నీలి విప్లవం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెరుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంగళవారం మంత్రి, ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లిలో పర్యటించి రాయనిచెరువులో 26 వేల చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మత్స్యకారులు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వారికి జీవనోపాధి కల్పించడం కోసం ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి 212 మత్స్యకార సహకార సంఘాలు,16 వేల మంది సభ్యులు ఉన్నారని, వీరందరికీ ఉపయోగపడే విధంగా 300 పైగా చెరువులలో సుమారు 60 లక్షల చేప పిల్లలు ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు.



మన జిల్లా మొత్తం దాదాపు 150 కోట్ల చేపల వ్యాపారం గత కొన్ని సంవత్సరాలుగా జరిగినట్లు అధికారులు చెబుతున్నారని, ఇది చాలా సంతోషకరమని అన్నారు. గతంలో మనం ఆంధ్ర, వెస్ట్ బెంగాల్ నుంచి చేపలు తెచ్చుకునే వారమని, ఇప్పుడు మన చేపల కోసం ఇతర ప్రాంతాల ప్రజలు వస్తున్నారని మంత్రి తెలిపారు. మన దగ్గర నీలి విప్లవం రావాలని, ఇతర రాష్ట్రాలకు మన చేపలను ఎగుమతి చేయాలని, చేపల మార్కెటింగ్ కు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. చేపలు వాసన రాకుండా, ఖరాబు కాకుండా వాహనాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చెరువులను వచ్చే వేసవి కాలం కొలిచి ఆక్రమణలు జరగకుండా ట్రెంచ్ కొట్టించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రైతులంతా ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, ప్రతి ఎకరానికి ప్రభుత్వం తరపున 50 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. ఒక్క పంట వేస్తే మన ఖర్చులకు నేడు సరిపోవడం లేదని, మంచి లాభదాయక పంటలను సాగు చేయాలని మంత్రి రైతులకు సూచించారు. మన పిల్లలకు మనం తప్పనిసరిగా చదివించాలని, అదే పిల్లలను గొప్ప స్థాయికి చేరుస్తుందని అన్నారు. పిల్లలపై ఎప్పుడూ ఒక కన్ను వేసి ఉంచాలని, వాళ్ల ఏం చేస్తున్నారు గమనించాలని, గంజాయి వంటి చెడు అలవాట్ల బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ వి. రవి కుమార్, ఇన్చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, మత్స్య సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,

జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

మండలంలోని డొంక రోడ్లు పూర్తి చేసేందుకు 50 కోట్లు మంజూరు చేయిస్తాం...

రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

గ్రామాల్లోని రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం మంత్రి, రఘునాథపాలెం మండలంలోని గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ. 31.50 లక్షలతో హర్యా తండాలో చేపట్టిన అంతర్గత (8) సి.సి. రోడ్లు, సి.సి. డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 33 లక్షలతో బద్యా తండలో చేపట్టిన అంతర్గత (7) సి.సి. రోడ్డు, సి.సి. డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 38.50 లక్షలతో రాంక్యాతండలో చేపట్టిన అంతర్గత (10) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాంక్యా తండాలో లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,లి ప్రజల కోరిక మేరకు హెల్త్ సెంటర్ మంజూరు చేశామని, మంచి స్థలం ఎంపిక చేసుకుని నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. రాంక్యా తండాలో ఇండ్లు లేని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందజేస్తామని మంత్రి తెలిపారు.

రాబోయే నెలలో మిగిలిన రైతులకు కూడా రుణ మాఫీ పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల రుణమాఫీ తప్పనిసరిగా చేస్తామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల, ఇతర కారణాల వల్ల పంట నష్టం వస్తే రైతులకు పరిహారం అందేలా పంటల బీమా పథకాన్ని ప్రవేశ పెడతామని అన్నారు. రైతుల తరఫున పూర్తి స్థాయిలో భీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు.

రఘునాథ పాలెం మండలంలో రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేయాలని, కూరగాయలు, మిర్చి పంట వేసుకునే రైతులంతా వారి పొలాలలో ఆయిల్ పామ్ మొక్కలు వేస్తే 50 వేల రూపాయల సబ్సిడీ క్రింద అందిస్తామని, ఆయిల్ పామ్ మొక్కలు, డ్రిప్ అంశంలో ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు.

అంతర్ పంటల క్రింద కూరగాయలు, ఇతర పంటల సాగు వల్ల 3 సంవత్సరాల వరకు ఆదాయం వస్తుందని అన్నారు. సంవత్సర కాలంలో రాంక్యా తండాకు సాగర్ నీరు అందించే బాధ్యత తీసుకుంటానని, గతంలో పుట్ట కోట ప్రాజెక్టు నుంచి పైప్ లైన్ వేసి మంచినీళ్లు అందించామని, రఘునాథ పాలెం మండలంలో 25 కోట్లతో నూతన రోడ్లు డ్రైన్లకు మంజూరు చేసామని, మండలంలో అడిగిన అన్ని డొంక రోడ్లకు 50 కోట్లు తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలోనే ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేస్తున్నామని, అందరూ కలిసి మెలిసి ఉండాలని, పిల్లలను చదివించాలని, పిల్లల చదువుతో మన కుటుంబాలు పేదరికం నుండి శాశ్వతంగా బయటపడతాయని, పిల్లలపై ఎప్పుడూ ఒక కన్ను వేసి ఉంచాలని, వాళ్లు ఏం చేస్తున్నారు గమనించాలని, గంజాయి వంటి చెడు అలవాట్ల బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు. అనంతరం మంత్రి రాంక్యా తండాలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ అశోక్, పంచాయతీ రాజ్ డి. ఈ. యు.మహేష్ బాబు, ఏ.ఈ. జే. చిరంజీవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించి, ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి...

చదువుతో పాటు క్రీడల ప్రాముఖ్యత గుర్తించాలి..
జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి
ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)



సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీని ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వద్ద స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జెండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు జిల్లా నుంచి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులుగా తయారుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంతో పాటు దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ అన్నారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అవకాశాన్ని అందిపుంచుకోవాలని ఆయన తెలిపారు.త్వరలో జరగబోయే సీఎం కఫ్ పోటీల్లో పట్టణ, మండలం, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొన్నే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడలపై పై మక్కువ పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో మంచి మంచి క్రీడా నైపుణ్యం కలవారికి కొదువలేదని, అలాంటి వారు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.క్రీడల వలన మానసిక ఉల్లాసంతోపాటు పరిపూర్ణమైన ఆర్యోగం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా వసతులు రూపొందించడానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

సీఎం కప్ ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు.పల్లెల నుంచి ప్రపంచ విజేతలను తయారు చేయటమే లక్ష్యంగా పని చేస్తామని చైర్మన్ తెలిపారు.

తెలంగాణలో ప్రతి పల్లెకు క్రీడా సంస్కృతి వ్యాపించాలని ఆయన అన్నారు. యువత క్రీడలను ప్రొఫెషనల్ కెరీర్‌గా ఎంచుకునేందుకు ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని, ఇందులో భాగంగా సీఎం కప్ పోటీలను నాలుగు అంచెల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామ, మండల, జిల్లా సహా రాష్ట్ర స్థాయిలో సీఎం కప్ పోటీలకు రంగం సిద్ధమైందని, సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన అథ్లెట్లకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ వర్తింపజేస్తున్నామని చైర్మన్ తెలిపారు.సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ 16 రోజుల్లో 33 జిల్లాలు సాగుతుందని, 2023 జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు, ఇటీవల జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన తెలంగాణ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగదు ప్రోత్సాహకాలు అందించారని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి...పోలీస్ కమిషనర్



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు అక్టోబర్ 25 తేది సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ధరఖాస్తుతో పాటు %ూజు%-5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్ , ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలి.అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## వెంపటి రంగారావును పరామర్శించిన..ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త



ఖమ్మం/వైరా అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

అనారోగ్యంతో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న వెంపటి రంగారావుని మంగళవారం ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సీనియర్ టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్త పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లతో మాట్లాడడం జరిగింది.ప్రతిరోజు రంగారావు కూతురితో ఫోన్లో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటు ధైర్యం చెబుతూ,కుటుంబం పట్ల కేర్ తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

## కళ్లోజిని పరామర్శించిన టియూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /అక్టోబర్.15/ అక్షరం న్యూస్ బీకొత్తగూడెం టియూడబ్ల్యూజే టిజేఎఫ్ హెచ్-143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కళ్లోజి శ్రీనివాస్ తల్లి కళ్లోజి జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకున్న యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం గ్రామంలోని కళ్లోజి శ్రీనివాస్ నివాసంలో జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా సాక్షి బ్యూరో బొల్లం శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, హెచ్ఎంటీవీ కృష్ణంరాజు, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతి కుమార్, దిశ శివ శంకర్, సాక్షి సంపత్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, వార్త సురేష్, భద్రాద్రి న్యూస్ సైదులు, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యామ్, జనం సాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, అఫ్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసి కొల్లాసం...



ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలి...
ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ
ఖమ్మం/ వైరా అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరకదారుధ్యం పెరుగుతుందని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు మంగళవారం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో గుంటూరులో జరుగుతున్న సౌత్ నేషనల్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీలకు సెలెక్ట్ అయిన మడిపల్లి మనీషా కు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ దంపతులు మిత్రులు సహకారంతో కలిసి క్రీడా దుస్తులు బూట్లకు ఐదు వేల రూపాయలను అందించారు అదేవిధంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు చొరవతో లయన్స్ క్లబ్ సభ్యులు కిట్టి పార్టీ 20వేల రూపాయలను మనిషా కు అందించారు సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ అథ్లెటిక్స్ కోటాలో గురుకులంలో చదువుకుంటూ అథ్లెటిక్స్ లో శిక్షణ పొంది సౌత్ నేషనల్ రన్నింగ్ పోటీలకు సెలెక్ట్ కావడం పట్ల మడిపల్లి మనీషాను అభినందించారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం తథ్యం అని అన్నారు గతంలో కూడా క్లబ్ నుండి అనేక మందికి క్రీడల పోటీలకు సహాయ సహకారాలు అందించామని తెలిపారు చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించామని తెలిపారు మనీషా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దృఢ సంకల్పంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు అనంతరం భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రూ శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు మాదినేని దుర్గాప్రసాద్ చెరుకూరి శ్రీనివాసరావు కొమిరిశెట్టి శ్రీధర్ రాయపూడి నారాయణరావు రంగా సత్యనారాయణ వాసవి గద్దె నీరజ మడిపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే నాబార్డు లక్ష్యం.... ఇమడపాక వెంకన్న



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం: ఆకాశంలో సగం.

అభివృద్ధిలో సగం అని కాగితాలకే పరిమితం చేస్తున్న మహిళలపై యక్ష చూపుతున్న ఈ సమాజంలో వివక్ష గురికాకూడదని సాయి స్వచ్ఛంద సంస్థ నాబార్డ్ ఆధ్వర్యంలో మంగళవారం బచ్చోడు గ్రామంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లక్ష్యంగా ఎంచుకొని ఈరోజు కుట్టు మిషన్లు. మగ్గం నేత. ఎంబ్రాయిడరీ తదితర కంప్యూటర్ వర్క్ లతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డు సాయి స్వచ్ఛ సంస్థ సీఈవో ఇమడపాక వెంకన్న అన్నారు. 30 మంది మహిళలకు శిక్షణ శిబిరాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభం చేస్తూ పాలకులు, మహిళలపై చూపుతున్న అన్చివేతను అరికట్టాలని మహిళలను చైతన్యపరిచి గ్రూపులుగా ఏర్పాటు చేసి నాబార్డు ద్వారా ఆర్థిక సహకారం అందించి స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఆ ఉద్దేశంతోటే ఈరోజు బచ్చోడు గ్రామంలో ట్రైనింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగిందని వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ మోటాపోతుల శ్రీనివాస్ రావు, నాబార్డ్ మాజీ చైర్మన్ తిమ్మిడి హనుమంతరావు, బోర్డ్ ఆఫ్డైరెక్టర్ వేములపల్లి రామయ్య, సైదులు, సీఈఓ శిరీష, పులి పలుకుల వెంకటమ్మ, తిమ్మిడి సైదమ్మ, అంగిరేకుల నాగమణి, దీకొండ రమ, గొర్రెపాటి రేణుక, బుర్ర విజయ, అంగిరేకుల మల్లేశ్వరి, పల్లె వెంకటమ్మ, కారుపాటి దుర్గ, తిమ్మిడి అశ్విని, తోట శశికళ, అంగిరేకుల వీరభద్ర. గుణగంటి సుజాత, సుంకరి ప్రమీల, నందిపాటి రేణుక, సీఈఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం రూరల్ మండల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి శీనన్న సమీక్షా సమావేశం..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో

నెలకొన్న పరిస్థితుల పై ఆయా గ్రామాల వారీగా సమీక్షించేందుకు బుధవారం (రేపు) ఉదయం 11గంటల నుంచి గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో కూసుమంచిలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశానికి పాలేరు నియోజక వర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సమీక్ష జరుపుతారని తెలిపారు. కావున ఆయా గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609